# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

మంగళవారం 16 ఏప్రిల్ 2024

పేజీలు : 11


## నామినేషన్ల ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 15) : పార్లమెంట్ ఎన్నికల్లో పోటీసేచే అభ్యర్థులు ధాఖలు చేసే నామినేషన్ల ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, నామినే షన్ల ప్రక్రియను సీసీ కెమెరాల సమక్షంలో నిర్వహించాలిని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక తెలిపారు. చేవెళ్ళ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా రాజేందర్‌నగర్ తహ సీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఈ నెల 18వ తేదీ నుంచి చేపట్టే నామినేషన్ల ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి శశాంక ఏఆర్ఓ, ఏఈఆర్ఓలకు సూచించారు.

మిగతా 2లో

### ఉపాధి పనులను ప్రణాళికతో

## ముందుకు తీసుకెళ్లాలి

- గ్రామాల్లో, పట్టణాల్లో తాగు నీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలి
- టెలికాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సూచన



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 15) : జిల్లాలో ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన పనులను అనుకున్న లక్ష్యం ప్రకారం లేబర్ సమీకరణ చేస్తూ ప్రజలకు ఉపయోగపడే పనులు చేయించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన సంబందిత అధికారులతో టేలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టే పనులు పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని అధికారులకు ఆదేశించారు. గ్రామాల్లో ఉపాధి హామీ పథకంకింద చేపట్టిన పనులలో కూలీల సంఖ్యను పెంచుతూ పనులు చేయించాలని, ప్రతి రోజు

మిగతా 2లో

## కాంగ్రెస్‌ను నమ్మితే... ఆగమే



- దేశానికి రక్షణ మోడీ ఒక్కడే
- ప్రజా ఆశీర్వాద సభలో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి
- భయంతో కాదు... భరోసాతో బతకాలంటే
- బీజేపీకి ఓటేయాలి
- అభివృద్ధి చెందుతున్న భారత్‌కు మద్దతివ్వాలి
- ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ అంటూ దేశం నినదిస్తుందని వ్యాఖ్య



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 15) : భారతదేశాన్ని, హిందూ ధర్మాన్ని రక్షిస్తున్న ఏకైక నాయకుడు నరేంద్ర మోడీ మాత్రమేనని బిజెపి చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కొండా బాలక్రిష్ణ రెడ్డి గార్డెన్‌లో సోమవారం బీజేపీ పట్టణ, మండల కమిటి ఆధ్వర్యంలో బిజెపి ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు. ఈ సభలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సభకు మహిళలు పెద్ద సంఖ్యలో హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలో నరేంద్ర మోడీకి పోటీనే లేదన్నారు. దేశం మొత్తం ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ అంటూ నినదిస్తోందన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ ప్రజలందరికీ అన్ని ఇస్తున్నా ప్రతిపక్షాలు మాత్రం ఏమి ఇవ్వడం లేదని దుష్ప్రచారం చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. గ్రామాల్లోని పంచాయతీలకు సర్పంచ్‌లకు నేరుగా కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుందన్నారు. ఆ నిధులతోనే గ్రామ గ్రామాన రైతు వేదికలు, వైకుంఠదామాలు నిర్మించారని ఆయన తెలిపారు. కానీ గత ప్రభుత్వం మాత్రం ఆ విషయాలు ప్రజలకు చెప్పకుండా కాళేశ్వరాలు, కుంభకోణాలతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని అన్నారు. ఉదయం 4 గంటలకు నిద్ర లేచే మోడీ రాత్రి 11 గంటల వరకు దేశం రేవంత్ రెడ్డి రెండు పైసలను కూడా మాఫీ చేయలేదని ఎద్దేవా చేశారు. మహిళలకు 2500 రూపాయల నగదు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. 2500 రూపాయలు ఇవ్వలేని కాంగ్రెస్ నాయకులు లక్ష రూపాయలు ఎలా ఇస్తారని ఆయన విమర్శించారు. ఉచిత

మిగతా 2లో

## గంజాయి విక్రేతకు రిమాండ్



ఇబ్రహీంపట్నం, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 15) : గంజాయి సేవించే ఓ యువకుడిని అరెస్టు చేసిన సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు పట్టణంలోని మార్కెట్ యార్డ్ వెనకాల రాకేష్ (19) అనే యువకుడు గంజాయిని తీసుకెళ్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసారు. అనంతరం యువకుడిని కోర్టుకు హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో ఎస్సైలు మారయ్య, మైబెల్లి, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, కానిస్టేబుల్లు శ్రీను, పవన్‌లు ఉన్నారు.

## చేవెళ్లలో కాంగ్రెస్ విజయం తథ్యం

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 15) : వచ్చే నెలలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా చేవెళ్ల పార్లీమెంట్ నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యమని ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి అన్నారు. సోమవారం నాడు జరిగిన ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నరసింహ రెడ్డి మాట్లాడుతూ... కేంద్రంలో పదేళ్ల పాటు బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ చేస్తున్న దోపిడీ పాలనతో ప్రజలు విసిగిపోయారని అన్నారు. ఆ రెండు పార్టీలకు విలువైన ఓటుతో సరైన బుద్ధి చెప్పి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అదే క్రమంలో గడచిన 100 రోజుల్లోనే కాంగ్రెస్ ఇచ్చిన సంక్షేమ పథకాల్లో భాగంగా... మహిళల ఉచిత బస్ ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు మహాలక్ష్మి, రైతు భరోసా, ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు, యువ వికాసం, హామీలను నేరవెరుస్తూ... చిత్త శుద్ధితో కృషి చేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించా నరసింహరెడ్డి అన్నారు. వంద రోజులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, పదేళ్ల బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలను పరిశీలించి ఓటు వేయాలని, కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని డీసీసీ అన్నారు. ఈ కార్యక్రమంలో జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ నియోజకవర్గం కాంగ్రెస్ కార్యకర్తలు, ముఖ్య నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

### ఏటీఎం మిషన్ పగులగొట్టి...

## 18 లక్షలు చోరీ



- పాల్మాకుల్ ఎస్‌బీఐ ఏటీఎంలో ఘటన
- సీసీ కెమెరాలు ధ్వంసం చేసి...
- గ్యాస్ కట్టర్ సహాయంతో చోరీ
- కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

వివరాలు లోపలి పేజీలో...

## ఉపాధి పనులను ప్రణాళికతో ముందుకు తీసుకెళ్లాలి

**మొదటిపేజీ తరువాయి...** పనులు పూర్తి అయిన వాటికీ తప్పని సరిగా ఎఫ్ టి ఓ జనరేట్ చేయాలని ఆయన అధికారులకు ఆదేశించారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున అనారోగ్యంగా ఉన్న లేబర్ ను ఎట్టి పరిస్థితిలో పనిలో తీసుకోవద్దని అన్నారు.లేబర్ ఉదయమే వచ్చి పనులు చేసి మధ్యాహ్నం వరకు వెళ్ళే విదంగా చర్యలు తీసుకోవాలని, లేబర్ పనిచేసే చోట త్రాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆదేశించారు. గ్రామ పంచాయతి పనులలో లేబర్ సమీకరణ చేస్తూ పద్ధతి ప్రకారం పనులు చేపడితే అనుకున్న లక్ష్యం చేరుకోవచ్చని తెలిపారు.గ్రామ పంచాయతీ పరిధిలో, పట్టణ పరిధి లో త్రాగునీటి సరపరాలో ఎలాంటి సమస్యలు ఏర్పాడకుండా ప్రణాళికబద్దంగా చర్యలు తీసుకోవాలని , ఎక్కడైనా తాగు నీటి సమస్య ఏర్పడితే అధికారులు వెంటనే స్పందించి 24 గంటల్లో రిపేరు చేసి తాగు నీటి సమస్య రాకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు.ఎంపిడి ఓ లు, కమిషనర్లు అమ్మ ఆదర్శ పాటశాల కమిటి వారితో మాట్లాడి స్కూల్స్ లో మంజూరు అయి పెండింగ్ ఉన్న పనులను మొదలు పెట్టేందుకు చర్యలు తీసుకోవాలని ,ప్రతి స్కూల్ లో పిల్ల లకు ఉపయోగపడే పనులు జరగాలని, స్కూల్స్ లో పెండింగ్ పనులు నిర్వహించేందుకు స్పెషల్ అధికారిని నియమించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ టెలి కాన్ఫరెన్సు లో డిఆర్డిఏ శ్రీనివాసులు,జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, డిఇఓ, ఎంపిడిఓ లు, ఏపిఓలు సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## నామినేషన్ల ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**మొదటిపేజీ తరువాయి...** సోమవారం రాజేందర్ నగర్ ఆర్ఓ కార్యాలయంలో ఏఆర్ఓ, ఏఈఆర్ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ స్వీకరించే రోజు నుంచి ప్రక్రియ ముగిసేవరకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వంద మీటర్ల దూరం వరకు సూచికను ఏర్పాటు చేసి ఇతరులను ఎవరిని ప్రవేశించకుండా పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. నామినేషన్ వేసే వారితో పాటు మరో నలుగురిని అనుమతించాలని సూచించారు. ఉదయం 11 గంటలకు ముందు, మధ్యాహ్నం 3 గంటల తర్వాత నామినేషన్లు స్వీకరించడం జరగదని తెలిపారు. నామినేషన్ల స్క్రూటిని ఎప్పుడు, ఎక్కడ నిర్వహిస్తారనే సమాచారం అభ్యర్థులకు తెలియజేయాలని, అందుకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. నామినేషన్ల పూర్తి ప్రక్రియను సీసీ కెమెరాలు, వీడియో గ్రాఫింగ్ ఆధ్వర్యంలో చేపట్టడం జరుగుతుందని అన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయించుకోవాలని సూచించారు. నామినేషన్ల ప్రక్రియపై అధికారులకు పూర్తిస్థాయి అవగాహన ఉండాలని, అదేవిధంగా అభ్యర్థులకు తెలియజేయాలన్నారు. నామినేషన్ల ప్రక్రియ దాఖలైనప్పటి నుండి అభ్యర్థుల వ్యయ సమాచారాన్ని ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. అభ్యర్థుల వ్యయ వివరాలను కూడా రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, డీఆర్ఓ సంగీత, చేవెళ్ళ డిసిపి శ్రీనివాస్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, ఏఈఆర్ఓలు, ఎన్నికల విభాగం అధికారి సైదులు, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి
### అధికారులను ఆదేశించిన కలెక్టర్ శశాంక

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 15) : తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని, ఎక్కడైనా సమస్య ఏర్పడితే సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. సోమవారం రాజేందర్ నగర్ తహసీల్దార్ కార్యాలయంలో ఇబ్రహీంపట్నం డివిజన్‌లోని మంచాల్, యాచారం మండలాలో వేసవిలో తాగునీటి సరఫరాకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత ఆర్.డబ్ల్యూఎస్ అధికారులు, మంచాల్, యాచారం మండల ఎంపీడీఓలు, ఏ.ఈలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... వేసవి కాలం ముగిసి, వర్షాలు వచ్చే వరకు తాగునీటి సరఫరాను అనునిత్యం నిశితంగా పర్యవేక్షించాలని, క్షేత్ర స్థాయిలో తాగు నీటి సరఫరాలో వచ్చే ఇబ్బందులను ఎప్పటి కప్పుడు పరిష్కరించాలని అన్నారు. తాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఏర్పడకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని, ఒకవేళ ఎక్కడైనా సమస్య తలెత్తితే సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ నీటి సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు రాకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాలలో తాగు నీటి సరఫరా ఇబ్బందులు ఏర్పడే ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని సూచించారు. రానున్న రెండు నెలల పాటు క్షేత్రస్థాయిలో తాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను సత్వరం పరిష్కారం అయ్యే విధంగా చూడాలని, తాగునీటి సరఫరాను ప్రతిరోజు పర్యవేక్షించాలని తెలిపారు. ప్రతి రోజు పర్యవేక్షణలో పంచాయతీ సెక్రెటరీలను భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, అర్.డబ్ల్యూఎస్ ఈఈ రాజేశ్వర్ రావు, మంచాల్, యాచారం మండల ఎంపీడీఓలు, ఏ.ఈలు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను నమ్మితే... ఆగమే





**మొదటిపేజీ తరువాయి...** బస్సు టికెట్ ఇచ్చి మొత్తం ఇచ్చినట్టుగా కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు.చేవెళ్ల లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి ఘోరంగా ఓడిపోతారని అన్నారు. గతంలో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి పోలీసులు, అధికారులను అడ్డం పెట్టుకొని అక్రమంగా గెలిచారని ఆరోపించారు. తను ఎంపీగా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి వేధించిన రంజిత్ రెడ్డికి ఇప్పుడు వారెలా సహకరిస్తారని ఆయన ప్రశ్నించారు. కోళ్ల దాణ స్కాం, అంగన్ వాడి గుడ్ల కుంభకోణాలతో కోట్ల ఐదు రూపాయల ప్రజాధనాన్ని రంజిత్ రెడ్డి కాజేసారని ఆరోపించారు. కబ్జాలు అక్రమాలతో రంజిత్ రెడ్డి రాజకీయ ప్రస్థానం కొనసాగుతుందన్నారు. గతంలో ఆయన బిజెపిలోకి వచ్చేందుకు విఫల ప్రయత్నం చేశారని తెలిపారు. హనుమాన్ గుడిని కూల్చివేసిన వ్యక్తిని బిజెపి దగ్గరికి రానివ్వదు అన్నారు.కావున ప్రజలు వారు చెప్పే అబద్దాపు హామీలను నమ్మోద్దని తెలిపారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని ఆయన కోరారు.అనంతరం యువకులు పెద్ద సంఖ్యలో బీజెపీలో చేరారు.ఈ సమావేశంలో బీజెపీ జిల్లా అధ్యక్షుడు మాధవ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజు,అసెంబ్లీ ప్రభారీ కసిరెడ్డి భాస్కర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి జి. విజయ భాస్కర్ రెడ్డి, పార్లమెంటు కో కన్వీనర్ అమరెందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, కంటెస్టడ్ ఎమ్మెల్యే – చేవెళ్ల పార్లమెంట్ ఎస్సీ మోర్చా కన్వీనర్ నవీన్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు రాములు,రాజేందర్ రెడ్డి, వివేకానంద రెడ్డి, జిల్లా కార్యదర్శులు విజయ రాజ్, బుస్సా శ్రీకాంత్, యువ నాయకులు వడ్ల నందు, కోటిపల్లి ఎంపిపి శ్రీనివాస్ రెడ్డి, ధారూరు మాజీ ఎంపిపి రాజు నాయక్,బీజెవైఎం జిల్లా అద్యక్షులు సాయి చరణ్ రెడ్డి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు శిరీష, కౌన్సిలర్ శ్రీదేవి, వికారాబాద్ మండల అద్యక్షులు గోపాల్ రెడ్డి, వికారాబాద్ పట్టణ అధ్యక్షులు నరోత్తం రెడ్డి, జిల్లా కోశాధికారి పోకల సతీష్, జిల్లా అధికార ప్రతినిధి రాజెందర్ గౌడ్, వికారాబాద్ మండల ఇన్చార్జి సత్యనారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు కేపీ రాజు, పాండు గౌడ్, రాచ శ్రీనివాస్ రెడ్డి, బస్వలింగం, విజయ లక్ష్మి, మాధవి, సీనియర్ నాయకులు మహిళలు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# మతతత్వ బీజేపీని ఓడించండి : వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 15) : మతతత్వాన్ని రెచ్చగొడుతూ... ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేసి... పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ లబ్ధిపొందేందుకు యత్నిస్తుందిని, అలాంటి కుట్రలను ప్రజలు నమ్మొద్దని మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమావేశంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం నాడు పట్టణంలోని ఈడెన్ ఫ్లాజా ఫంక్షన్ హాల్‌లో ఆ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన షాద్‌నగర్ పట్టణ, ఫరూఖ్‌నగర్ మండల కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డిలతో కలిసి మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి హాజరయ్యారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ తమ తమ గ్రామాల్లో మండలాల్లో ఎక్కడి వారక్కడ ఉంటూ బూత్ స్థాయిలో పని చేసి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించాలని అన్నారు. రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేసుకోవాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధకారంలోకి వచ్చిన వెంటనే రైతులకు స్వామినాథ్ కమిటీ సిఫార్స్ మేరకు పంటలకు కనీస మద్దతు ధర కల్పిస్తామని అన్నారు. అదేవిధంగా ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత రైతులకు రూ. 2 లక్షల రుణ మాఫీ చేస్తామని, రైతు బంధు దాదాపు రైతుల ఖాతాల్లో జమైందని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే పూర్తి స్థాయిలో రైతు బంధు ఇవ్వనున్నట్లు హామీ ఇచ్చారు. ఆరు గ్యారంటీల పథకాలతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేయడం పట్ల ప్రజలు సంతోషం వక్తం చేస్తున్నారని వివరించారు. ప్రధాని మోడీ రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, ఏడు లక్షల ఉద్యోగాలే మాత్రమే ఇచ్చారని ఆయన విమర్శించారు. ఆరు గ్యారంటీలపై బీజేపీ అభ్యర్థి డీకె అరుణ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పిన విధంగానే బీజేపీ పార్టీకి ఓటుతోనే తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు.బీజేపీ మతం పేరుతోరాజకీయాలు చేస్తుందని, ఈ మతతత్వ బీజేపీ పార్టీని ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పని చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకట్ రాంరెడ్డి, యాదయ్యయాదవ్, బాబర్ ఖాన్, కొంకళ్ల చెన్నయ్య, చల్లా శ్రీకాంత్ రెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, చెందితిరుపతి రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఇబ్రహీం, సిద్దార్థ, పురుశోత్తం రెడ్డి, జితేందర్ రెడ్డి, సింగారం సుదర్శన్, లింగారెడ్డిగూడ అశోక్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాల్మాకుల్–ముచ్చింతల్ లింకు రోడ్డును పునరుద్ధరిస్తాం

శంషాబాద్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 15) : మండల పరిధిలోని పాల్మాకుల్ నుండి ఇనాంశేరి మీదుగా ముచ్చింతల్ వరకు వెళ్లే... 40 అడుగుల వెడల్పుతో వున్న రోడ్డుపై ప్రయాణికులకు కొందరు వ్యక్తులు ఇబ్బంది కల్గిస్తున్నారని, పూర్తిగా నీటితో నింపి ఆ రోడ్డుగుండా పూర్తిగా రాకపోకలు లేకుండ చేశాస్తున్నారని, ఎస్సీఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నర్సింహా, ముచ్చింతల్ గ్రామస్తులు సంబందిత రోడ్డుభవనాల శాఖ, నీటిపారుదల అధికారులకు ఫిర్యాదు చేశారు. అందుకు స్పందించిన రంగారెడ్డి జిల్లా నీటిపారుదల డీఈ దుద్యా నాయక్, శంషాబాద్ ఏఈ మౌనిక, సంబందిత అధికారులు ఘటనా స్థనాల్ని సందర్శించి నిజానిజాలను పరిశీలించి రోడ్డుపై నీటిని వెంటనే తీసివేయించి, ఈ చర్యలకు పాల్పడిన వారిపై చర్యలు చేపడుతామని రోడ్డును ప్రజలకు అందుబాటులోని తీసుకువస్తామని అధికారులు తెలిపారు. పాల్మాకుల్ మైసమ్మ చెరువును మట్టితో పూర్చి 100 హెచ్‌పీ, అందులో సినిమా షూమోటార్లతో నీటిని బ్యాక్‌కి లిఫ్టు చేసి ఆరువులో ఒకరకమైన దివిసీమ లాంటి కృత్రిమ ప్రదేశాన్ని తయారుచేసి అందులో సినిమా టింగులు చేస్తున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు నీటిపారుదల శాఖ అధికారులను ప్రశ్నించగా... మా శాఖ నుండి ఎలాంటి అనుమతులు లేవు చెరువులో జరుగుతున్న వాటిని పరిశీలించి ఈచర్యకు పాల్పడిన వారిపై కేసులు పెట్టి చర్యలు చేపడుతామని అధికారులు తెలియ చేశారు. పాల్మాకుల్ ముచ్చింతల్ లింకు రోడ్డును పునరుద్దరించేంత వరకు ఎంతకైనా తెగించి పోరాడుతామని ముచ్చింతల్ గ్రామ ప్రజలు చిలకమర్రి నర్సింహా తెలిపారు. ఇప్పటికైన ప్రభూత్వం స్పందించి ప్రజలకు ఈ రోడ్డును అందుబాటులోనికి తీసుకురావాలని తెలిపారు.



భారత రాజ్యాంగంను ప్రపంచానికే ఆదర్శంగా లిఖించిన మహనీయుడు

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

● కీసరలో వైభవంగా అంబేద్కర్ జయంతి ● అతిథులుగా హాజరైన మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, రాష్ట్ర అంబేద్కర్ సంఘాల అధ్యక్షుడు రాపోలు రాములు



కీసర,మేజర్ న్యూస్:భారత రాజ్యాంగంను ప్రపంచానికే ఆదర్శంగా లిఖించిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, రాష్ట్ర అంబేద్కర్ సంఘాల అధ్యక్షుడు రాపోలు రాములు పేర్కొన్నారు. ఆదివారం కీసర అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో 134వ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు ముఖ్య అతిధులుగా ముఖ్య అతిధులుగా హాజరైన మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, రాష్ట్ర అంబేద్కర్ సంఘాల అధ్యక్షుడు రాపోలు రాములులు విచ్చేసి పూలమాల సమర్పించి జై భీం నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన భవిష్యత్ తరాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని రచించిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఒక అద్భుతమైన గ్రంధమన్నారు. భారత దేశం ఉనంతవరకు డా.బాబాసాహెబ్ అంబేద్కర్ గారి చరిత్ర సజీవంగా ఉంటుందనే విషయం గమనించాలన్నారు. యునైటెడ్ నేషన్స్ అంబేద్కర్ జయంతిని నౌలెడ్జిడేగా ప్రకటించాయని అంబేద్కర్ గారి జయంతి సందర్బంగా వచ్చే సార్వత్రిక ఎన్నికలో భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా చేసే పార్టీకి మాత్రమే వేయాలని. అంబెద్కర్ అనుసరించే ఆలోచన విధానాన్ని అనుసరించే పార్టీకి మాత్రమే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. రాపోలు రాములు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానంతో భారత దేశం త్వరలో ప్రపంచాన్ని శాసించే దిశగా అడుగులు పడ్తున్నాయని ఇది భారతదేశంలో ఉన్న ప్రజాస్వామ్యం దానికి కారణం. అంబేద్కరిజం ని అందరూ అనుసరించాలి, ఆరాధించాలన్నారు. అంబేద్కరిజం అంటే ఆలోచన విధానం కాదని అది ఒక ఉన్నతమైన జీవనవిధానమని మనుషులకి ఉన్నతమైన ఆలోచన విధానం ఉన్నపుడే దేశం కూడా అగ్రగామిగా నిలుస్తుందన్నారు.



**హోరెత్తిన ధూం... దాం కార్యక్రమం**

కీసరగుట్ట ట్రస్ట్ బోర్డ్ మాజీ సభ్యుడు బొడుసు రమేష్ యాదవ్ స్వచ్ఛందంగా ఏర్పాటు చేసిన ధూం దాం కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘం సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, అంబేద్కర్ అభిమానులు ఆటపాటలతో హోరెత్తించారు. నృత్య కళాకారుల బృందం పాడిన పాటలతో వేదిక దద్దరిలిపోయింది. జయంతి వేడుకలను విచ్చేసిన అందరికి మండల అంబేద్కర్ సంఘం అన్నదానం చేసింది. కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, ఎంపీపీ మలారపు ఇందిరా లక్ష్మీ నారాయణ, ఘట్కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, పి ఏ సీఎస్ చైర్మన్ రామిడి ప్రభాకర్ రెడ్డి, జీ.ఎం.అర్ ట్రస్ట్ గుర్రం శ్రీధర్ రెడ్డి, కీసర రామాలయం చైర్మన్ నాయకపు వెంకటేష్ ముదిరాజ్ ఎంపీటీసీలు మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్ కుమార్, ఎస్.వెంకట్ రెడ్డి, దమ్మాయిగూడ మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత, నాగారం మున్సిపల్ వైస్ చైర్మన్ బండారు మల్లేష్ యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రామిడి విజయ్ రెడ్డి, నాయకులు వంగేటి పర్వత్ రెడ్డి, రాయిల శ్రావణ్ గుప్తా, బెలిదె రమేష్ గుప్తా, ముప్పు శ్రీనివాస్ రెడ్డి, మహేంద్ర భూపతి, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు మంచాల పెంటయ్య, అక్కపల్లి అర్జున్, మంచాల రాజలింగం, బొడ శ్రీనివాస్, గంగి మల్లేష్, శీలం మల్లేష్, లతో పాటు పలువురు పాల్గొన్నగా అందరికి కీసర అంబేద్కర్ సంఘం సభ్యులు వారికి శాలువలతో సత్కరించారు.



# లోక్ సభ ఎన్నికలకు ఈ నెల 18న నామినేషన్లు

● నోడల్ అధికారులు భాద్యతాయుతంగా విధులు నిర్వహించాలి ● జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం




సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతం పోట్రూ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15): లోక్ సభ ఎన్నికలకు నామినేషన్‌ల ప్రక్రియ ఈ నెల18 నుండి ప్రారంభం కానున్నందున నోడల్ అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా సమన్వయంతో నిర్వహించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతం పోట్రూ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సోమవారం రోజున వీసీ మీటింగ్ హాల్లో మేడ్చల్ డిసిపి నితిక పంతు,అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి,నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ... ఎన్నికల సన్నద్ధతపై జిల్లా ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించారు. ఎన్నికల విధులు ఎంతో జాగ్రత్తగా చేపట్టాలన్నారు. నామినేషన్ల ప్రక్రియకు సంబంధించిన విధివిధానాలు సంబంధిత నోడల్ అధికారులకు వివరించారు. నామినేషన్ల సమయంలో అభ్యర్థి తో పాటు మరో నలుగురికి మాత్రమే రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోకి అనుమతి ఉంటుందన్నారు. లోకసభ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థులు 100 మీటర్ల దూరం వరకు వాహనములు అనుమతించడం జరుగుతుందన్నారు. మూడు వాహనములకు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. ఈ నెల 18 వ తేది నుండి 25 వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నామినేషన్ లు వేసేందుకు అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా https://suvidha.eci.gov.in సువిధ పోర్టల్‌ను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్నఅధికారులు

## కాంగ్రెస్‌లో చేరిన నీరుడి కుమార్ ముదిరాజ్



ఘట్కేసర్, మేజర్ న్యూస్(ఏప్రిల్, 15):
రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో వెంకటాపూర్ గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు నీరుడి కుమార్ ముదిరాజ్ కాంగ్రెస్‌లో చేరారు. మేడ్చల్ జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ సారధ్యంలో నగరానికి వెళ్లి సీఎం రేవంత్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, మేడ్చల్ బి బ్లాక్ అధ్యక్షుడు మహేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు కర్రె రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుట్రపూరితంగా పెట్టిన కేసులకు కోర్టులో హాజరైనాం

● పరిగి యూత్‌కాంగ్రెస్ నాయకులు



కోర్టులో హాజరైన నాయకులు

దోమ, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 15): ప్రజా సమస్యల కొరకు ప్రశ్నించినందుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కుట్రపూరితంగా పెట్టిన కేసులకు కోర్టులో పరిగి యూత్ కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజా సమస్యలపై ప్రజల కొరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాడుతున్న సమయంలో కేసీఆర్ ప్రభుత్వం దళిత బంధు పథకం నిర్వహించినందున నిజమైన లబ్ధిదారులకు చేకూరాలని గత సంవత్సరంలో ఎన్నో ఉద్యమాలు చేసినప్పటికీ ప్రభుత్వం వినకపోవడంతో మాజీ మంత్రి హరీష్ రావు ని కలిసి విన్నవించేందుకు వెళితే అప్పుడు పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి కేసులు బనాయించడం జరిగింది. ఆ కేసుకు సంబంధించిసోమవారం పరిగి కోర్టులో హాజరు కావడం జరిగింది, ఇంకా పదుల సంఖ్యలో కేసులు బనాయించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మా పోరాటం మా కష్టం ప్రజల ఆశీర్వాదం నెరవేరింది. మా కళలు సహకారం అయ్యాయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది ప్రజలకు మంచి జరుగుతుంది ఇప్పుడు ఆనందంతో ప్రజలు ఉన్నారు. దోమ మండల యూత్ అధ్యక్షులు జి.శ్రీకాంత్ రెడ్డి,అని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్ అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మహేష్, ,యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## ప్రతి వాహనాన్ని పకడ్బందీగా తనిఖీ చేయాలి

● కొత్లాపూర్ చెక్ పోస్ట్ తనిఖీ ఆర్డీవో ఎన్నికల అధికారి ఎం. శ్రీనివాసరావు



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15): తెలంగాణ కర్ణాటక అంతర్ రాష్ట్ర చెక్పోస్ట్ ను ఆర్డిఓ, ఎన్నికల రిటైరింగ్ అధికారి ఎం. శ్రీనివాసరావు ఆకస్మికతనికి చేశారు. తెలంగాణ కర్ణాటక ప్రాంతం నుండి వచ్చే ప్రతి వాహనాన్ని తప్పకుండా పరిశీలించాలని సిబ్బందికి సూచించారు. పార్లమెంట్ ఎలక్షన్ ను దృష్టిలో ఉంచుకొని విధులలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. అక్రమం మద్యం అక్రమ డబ్బు తరలించకుండా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో.తాండూరు మండల గిర్ధావర్ రాజు రెడ్డి , రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శివ పంచాయతన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

### ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలు నిర్వహించిన సబితా ఇంద్రారెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్14):బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి,మామిడిపల్లి రంగనాయకుల కాలనీలో శ్రీ సిద్ధి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ శివ పంచాయతన ధ్వజస్తంభయంత్ర విగ్రహ ప్రాణప్రతిష్టాపన మహోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. గత మూడు రోజులుగా విగ్రహాలకు వేదమంత్రాలతో,పూజలు జరిపి అనంతరం సోమవారం కార్పొరేటర్



యాతం పవన్ కుమార్ యాదవ్ పర్యవేక్షణలో ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ,జయాది హోమం కార్యక్రమాలు వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య విగ్రహ ప్రతిష్టాపన భాజ భజంత్రీల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులకు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విగ్రహ దాత ఎస్ఎంఎస్ ఎంటర్ప్రైజెస్ రాజేష్ మాధురి, భాస్కర్, శ్రీరాములు, రామకృష్ణ,రవి, సైదులు,విజయ్,మహేష్, అనిల్, చంద్రశేఖర్,గోపాల్ యాదవ్,గణేష్ గౌడ్,బాలరాజ్ యాదవ్,లింగం,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేదునూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ



కందుకూరు, మేజర్న్యూస్ (ఏప్రిల్ 15): కందుకూరు మండలం నేదునూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నుకున్నారు. సోమవారం మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఆదేశాల మేరకు మండల కో-ఆర్డినేటర్ ఎండి అప్జల్ బేగ్, వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షునిగా బొర్ర సురేష్, బీసీ సెల్ అధ్యక్షులుగా బోయ భాస్కర్, ఎస్సీ సెల్ సెల్ అధ్యక్షులు అంకగళ్ల జగన్, ఎస్టీ సెల్ బానావత్ శ్రీనివాస్, మైనార్టీ సెల్ అధ్యక్షులుగా ఎండి.పర్వేజ్ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...చేవేళ్ళ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవడమే లక్ష్యంగా పని చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ సరగారి మాధవరెడ్డి, గంగుల సురేందర్ రెడ్డి, వరికుప్పల బాబు, సంజీవ, ఇంద్రకంటి రాకేష్ గౌడ్,ఎగిరిశెట్టి నర్సింహ, గడిగె రాములు గౌడ్, ఆరోగ్య రెడ్డి, అంకగళ్ల దర్శన్, ఎండి సద్దాం, పుణ్యమూర్తి, శ్రీశైలం, మైసయ్య, మర్ల రాములు, పరమేశ్వర్, సంజీవరెడ్డి, సురేందర్రెడ్డి, శంకర్, బాబు జానీ, రాకేష్, శివ, మహేష్, పాండు, నాగని శ్రీరాములు, రత్నం, ఆదిరాల సుధాకర్, జగన్, ఎర్ర నర్సింహ, కుమార్, యాదయ్య, ఇలియాజ్, అజారుద్దీన్, నాగరాజు, లోకేష్, కృష్ణ, మహేష్, సోహైల్,మున్వార్, అమ్రూస్, హాజీ, ఫయాజ్, నర్సింహ, శ్రీకాంత్, మహేందర్, ప్రకాష్, కృష్ణా, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో ఉజ్వల భవిష్యత్తు -ప్రముఖ సినీ హాస్య నటులు బిత్తిరి సత్తి



చేవెళ్ల, మేజర్న్యూస్ (ఏప్రిల్ 15) ః చదువుతోనే విద్యార్థులకు మంచి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రముఖ సినీ, హాస్య నటులు, గాయకులు, సామాజికవేత్త బిత్తిరి సత్తి అలియాస్ కావలి రవికుమార్ అన్నారు. చేవెళ్ల మండలం ఆలూరు గ్రామంలో తక్షశిత ఉన్నత పాఠశాల 16వ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆలూరు గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గతంలో తనకు ఆలూరు గ్రామంతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కళాజాత కార్యక్రమంలో అలాగే



తెలంగాణ ఉద్యమంలో కాలికి గజ్జ కట్టి ఊరురా గొంతెత్తి పాడిన నేపథ్యాలను వివరించారు. తాను కష్టపడి చదువుకుని అనేక కష్టాలను అనుభవించి ఈస్థాయిలో ఉన్నానన్నారు. విద్యార్థులు గొప్ప చదువులు చదివి దేశానికి సేవలందించాలన్నారు. తల్లిదండ్రులు పిల్లల మీద పెట్టుకున్న ఆశలను నెరవేర్చే విధంగా తాము ఎదగాలన్నారు. ఏ వ్యవస్థలో పనిచేసినా ఎంత ఎత్తుకు ఎదిగిన ఉన్న ఊరును, కన్నవారిని, చేయూతనిచ్చిన వారిని మరిచిపోకూడదన్నారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసి ఉపాధ్యాయులు మరింత చేయూత నివ్వాలని కోరారు. 16 సంవత్సరాలుగా తక్షశిల ఉన్నత పాఠశాల ద్వారా ఎందరో విద్యావంతులను తయారు చేసిన పాఠశాల చైర్మెన్ విద్యారత్న జాతీయ అవార్డు గ్రహీత సయ్యాద్ బాబర్ను ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో ఆలూరు, సింగప్పగూడ సర్పంచులు విజయలక్ష్మినర్సింలు, ఎండీ ఆలీబాయ్, ఆలూర్ ఎంపీటీసీ శ్రీశైలం, సీనియర్ జర్నలిస్టులు కడమంచి ఆనంద్, జంగనోళ్ల మల్లేష్, నాయకులు నగేష్, నయీం, సున్నపు మాణక్యప్రభు, రాంచెంద్రయ్య తదితరులు ఉన్నారు.

# కడ్తాల్లో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచార రధాన్ని ప్రారంభించిన జడ్పిటిసి



కడ్తాల్, మేజర్న్యూస్ (ఏప్రిల్ 15): నాగర్కర్నూల్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్కుమార్కు మద్ధతుగా రూపొందించిన ఎన్నికల ప్రచార రథాన్ని సోమవారం వైస్ ఎంపిపి ఆనంద్, సింగిల్విండో చైర్మన్ గంప వెంకటేష్గుప్త, సర్పంచ్ల ఫోరమ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, మక్తమాధారం మాజీ సర్పంచ్ ముదివెంటి సులోచనసాయిలు, వివిధ గ్రామాల నాయకులతో కలిసి కడ్తాల్ జడ్పిటిసి , రంగారెడ్డి జిల్లాపరిషత్ గ్రామీణాభివృద్ధిశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు జర్పుల దశరథ్నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా లోక్సభ ఎన్నికల్లో ప్రజలు, పార్టీ శ్రేణులంతా నాగర్కర్నూల్ పార్లమెంట్ స్థానం నుండి బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్కుమార్ను గెలిపించి బిఆర్ఎస్ అధినేత కేసీఆర్కు కానుకగా ఇవ్వనున్నట్లు ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు కడారి రామకృష్ణ, వెంకటేష్, లాయక్అలీ, హర్యానాయక్, పాండునాయక్, రాములునాయక్, డాన్ శ్రీను, అంజి, కృష్ణ, సూర్య, శ్రీకాంత్, సురేష్, శీను తదితరులు పాల్గొన్నారు.

# రైతు కళ్ళలో కన్నీళ్ళు చూసి చలించిన ఎమ్మెల్యే సబితారెడ్డి

### పంటలు ఎండిపోతున్నాయని రైతుల ఆవేదన

కందుకూరు,మేజర్న్యూస్ ( ఏప్రిల్ 15): రైతు కళ్ళలో కన్నీళ్ళు చూసి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి చలించిపోయారు. సోమవారం కందుకూరు మండలం పర్యటనలో భాగంగా దాసర్లపల్లి తండ సమీపంలో రైతులు ఎమ్మెల్యేకు తారసపడ్డారు. మాకు కరెంట్ సరిగా లేదని పంటలు ఎండిపోతున్నాయని కరెంట్ కరెంట్ అని చెప్పి తమగోడును వెళ్లబోసుకున్నారు. రైతును ఓదార్చుతూ.. రైతులకు బీఆర్ఎస్ పార్టీ అండగా నిలబడుతుందని భరోసా ఇచ్చారు. రైతుల్ని ఆదుకోని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ అని దుయ్యభట్టారు. ఎన్నికల్లో ఇచ్చిన హమీలలో భాగంగా రెండు లక్షల ఋణమాఫీ, 24 గంటల విద్యుత్ ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన చెందారు. గత ప్రభుత్వంలో నిరంతర విద్యుత్ను అందించామని, అది బీఆర్ఎస్ అధినేత కేసీఆర్తో సాధ్యమని నిరూపితమయ్యిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రైతులు, ప్రజలు తగిన బుద్ధి చెపుతారని హెచ్చరించారు. కాంగ్రెస్కు బుద్ధి చెప్పాలంటే ఓటు వజ్రాయుధం



అని ఓటుతోనే బీఆర్ఎస్ పార్టీని బలపరిచి బీఆర్ఎస్ అభ్యర్థి గెలిపంచాల్సిన బాధ్యత

మీ అందరిపై ఉందని అన్నారు.ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు లక్ష్మీనర్సింహరెడ్డి, ఆనేగౌని అంజయ్యగౌడ్, కరుణాకర్ రెడ్డి, ఎంపీటీసీలు ఇందిర దేవేందర్, రాజశేఖర్రెడ్డి,సురేష్, డైరెక్టర్లు ఆనంద్, దేవిలాల్, సామ ప్రకాష్ రెడ్డి, నాయకులు సామయ్య బర్కం వెంకటేష్, రామకృష్ణ, సురదర్శన్రెడ్డి, కృష్ణా రెడ్డి, నవీన్, గణేష్, రవీందర్, లక్ష్మణ చారీ, వెంకట్రెడ్డి,రవి, తదితరులు పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్న్యూస్ (ఏప్రిల్ 15) : ప్రజలు చలివేంద్రాలను సద్వినియోగించుకోవాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్చంద్ర అన్నారు. సోమవారం బండ్లగూడ ప్రధాన రోడ్డులో గత 20 సంవత్సరాలుగా ఏర్పాటు చేస్తున్న చలివేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్చంద్ర మాట్లాడుతూ.. వేసవిలో దాహార్తిని తీర్చుకునేందుకు ఈ చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. వేసవిలో చలివేంద్రాల ద్వారా ఎంతో మందికి దాహార్తిని తీరుస్తున్న నిర్వాహకుడు గోనె యాదగిరిని ఆయన అభినందించారు. ప్రతి యేడాది ఇలాగే సేవలు అందించాలని కమిషనర్ సూచించారు.

# వరిధాన్యం కోనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలి

● టెలికాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్ (ఏప్రిల్15): జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు.వరి ధాన్యం కొనుగోలుపై ఆయన సోమవారం పౌరసరఫరాల శాఖ అధికారులు, తహసిల్దార్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...జిల్లాలో ఇప్పటికి వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు 122 కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, అవసరాల మేరకు 129 వరి ధాన్యం కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే ప్రారంభించబడిన వరి కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో తహసిల్దార్లు సందర్శించి రైతులకు అవసరమయ్యే సదుపాయలను కల్పించేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు మధ్య దళారులను ఆశ్రయించకుండా, ప్రభుత్వ అందిస్తున్న కనీసం మద్దతు ధరకు తమకు అందుబాటులో ఉన్న వరి కొనుగోలు కేంద్రాలలో మాత్రమే తమ ధాన్యాన్ని విక్రయించుకోవాలని ఆయన అన్నారు. 2023-24 ఖరీఫ్ కు సంబంధించిన కష్టం మిల్లింగ్ రైసును (సిఎం ఆర్) వెంట వెంటనే ఎఫ్ సి ఐ కి చేరేలా అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ ఆదేశించారు. పౌరసరఫరాల అధికారులు, తహసిల్దార్ లో సమన్వయతో పనిచేస్తూ మిల్లులను సందర్శిస్తూ రోజువారి మిల్లుల సామర్థ్యం మేరకు సీఎంఆర్ ను ఎఫ్సీఐకి డెలివరీ అయ్యేవిధంగా జగన్ తీసుకోవాలని ఆయన అన్నారు.ఈ టెలి కాన్ఫరెన్సో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, రాహుల్ శర్మ, పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్ ,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సుగుణ బాయ్, పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసిల్దార్లు పాల్గొన్నారు.

# ఈ నెల 25న వికారాబాద్ ఉద్యాన నర్సరీలోని మామిడి చెట్లకు పండ్లు కోయుటకు వేలం పాట

● జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి సత్తార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(ఏప్రిల్15): వికారాబాద్ ప్రభుత్వ ఉద్యాన నర్సరీ లోని మామిడి చెట్ల యొక్క ఫల సాయం టెండర్లను కోరినట్లు జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి సత్తార్ సోమవారం ఒక ప్రకటన తెలిపారు. వేలం పాటను వికారాబాద్ మండలంలోని ప్రభుత్వ ఉద్యాన నర్సరీ నందు ఈనెల 25 ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ముందుగా లేదా ఈనెల 24 తేదీ సాయంత్రం 5 గంటల లోపు 5 వేల రూపాయలు డిపాజిట్ చేయాలని ఆయన తెలిపారు. బహిరంగ వేలంలో ఎక్కువ మొత్తం పైకం బిడ్డ పలికిన వారికి మాత్రమే లీజుకు అనుమతించబడుతుందని ఆయన అన్నారు. వేలంలో నెగ్గిన వారు పాట మొత్తంలో సగం నగదు చెల్లించాల్సి ఉంటుందని, అలా చెల్లించని ఎడలా అతని పాటను రద్దుచేసి వెంటనే రెండే వ్యక్తికి అనుమతి ఇవ్వడం జరుగుతుంది ఆయన అన్నారు. వేలంలో నెగ్గిన వారు పూర్తి సొమ్మును చెల్లించిన తర్వాతే పంట కోయుటకు అనుమతించడం జరుగుతుందన్నారు. వేలంలో నెగ్గిన వారికి జూన్ 15 వరకు కాల పరిమితి ముగుస్తుందని ఆయన తెలిపారు. పంట లీజు కాలంలో చెట్లకు ఏ విధమైన నష్టం వాటిల్లిన అట్టి నష్టము యావత్తు శాఖ ద్వారా నిర్ణయించబడిన ప్రకారం పాటదారు భరించవలసి వస్తుందని ఆయన వివరించారు. వేలం తేదీ నుండి ఫలావృక్షముల సంరక్షణ, నీటి యాజమాన్యం, కాపలా వంటివి పాట దారుడు మాత్రమే భరించవలెనని ఆయన అన్నారు. వేలం పాటలో అనుకున్న రేటు రానివేళ శాఖపరంగా రద్దుచేయు అధికారం ఉంటుందని ఆయన వివరించారు.

# శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవనికి కదిలిరండి

● రామలయ కమిటీ సభ్యులు

బొంరాస్పేట్,మేజర్న్యూస్(ఏప్రిల్15):శ్రీ రామనవమి పర్వదినంను పురస్కరించుకొని బొంరాస్పేట్ గ్రామంలో కొలువు దీరిన శ్రీ సీతా రామచంద్ర స్వాముల కళ్యాణ మహోత్సవ పవిత్ర కార్యక్రమానికి రామ భక్తులందరూ అధిక సంఖ్యలో కదిలి వచ్చి తరించాలని రామలయ కమిటి సభ్యులు ప్రజలను కోరారు. భక్త సమాజ ఆవరణలో శ్రీ సీతా రామ సేవా కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవం గా, కన్నుల పండుగగా ముచ్చట గా మూడవ సారి జరగనున్న శ్రీ సీతా రామచంద్రుల కళ్యాణ మహోత్సవ పవిత్ర కార్యక్రమానికి నిర్వాహకులు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నట్టు వారు తెలిపారు.కళ్యాణ మహోత్సవ కార్యక్రమ వివరాలను కమిటి సభ్యులు తెలుపుతూ...ఈ నెల 16 న సాయంత్రం 5 గంటలకు భూ లక్ష్మి దేవాలయం నుండి శ్రీ సీతా రామ స్వాముల ఎదురుకోళ్ల కార్యక్రమం , 7 గంటలకు ప్రధానం మరియు సాంస్కృతి కార్యక్రమాలు, 17 న ఉదయం 11:55గంటలకు నేత్ర పరవంగా శ్రీ వారి కళ్యాణం,మధ్యాహ్నం 1 గంటలకు స్వామి వారి అన్న దాన కార్యక్రమం, సాయంత్రం 4 గంటలకు వచ్చే ఏడాది కళ్యాణ మహోత్సవ నిర్వహణకై వేలం, సాయంత్రం 5 గంటలకు పురవీధుల్లో శ్రీ సీతా రామాచంద్రుల శోభా యాత్ర నిర్వహించనున్నట్టు కమిటి సభ్యులు తెలిపారు. ఇట్టి పవిత్ర మహత్తర కార్యక్రమం వీక్షించేందుకై దాదాపు గా 1500 వందల మంది రామ భక్తులు కళ్యాణ మహోత్సవ కార్యక్రమం లో పాల్గొన నున్నట్టు కమిటి సభ్యులు తెలిపారు.



# వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసిల్దార్, ఏపిఎం.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15):కుల్కచర్ల మండల పరిధిలోని సాల్విడ్, ముజాహిద్ పూర్ గ్రామాలలో గ్రామ మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ మురళీధర్, ఏపిఎం శోభ, స్థానిక గ్రామ సంఘాల తో కలిసి వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రేడ్ ఏ రకం 2203, గ్రేడ్ బీ రకం 2183 రూపాయలకు తీసుకోవడం జరుగుతుందనీ చెప్పారు. రైతు సోదరులందరూ కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకొచ్చేముందు తేమ శాతం 17% కంటే తక్కువ ఉండేటట్టుగా ధాన్యాన్ని ఆరబెట్టుకొని తీసుకురావాలన్నారు. రైతులు దళారులకు ధాన్యాన్ని అమ్ముకోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల అధ్యక్షులు, సంఘాల సభ్యులు, సీసీలు, వివో ఏలు, రైతులు పాల్గొన్నారు.



# 17న అనంతగిరిలో శ్రీ సీతారాముల వారి కల్యాణం

● ఆలయ ధర్మకర్త ఎస్.పద్మనాభం,ఈవో టి.నరేందర్



వికారాబాద్,మేజర్న్యూస్ (ఏప్రిల్ 15): ఈ నెల 17వ తేదిన అనంతగిరిలోని శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయంలో శ్రీ రామ నవమి సందర్భంగా ఉదయం11.05 లకు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త ఎస్.పద్మనాభం,ఈవో టి.నరేందర్ తెలిపారు.కావున భక్తులు స్వామి వారి కల్యాణ మహోత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

# కోరం లేక పెద్దేముల్ సర్వ సభ్య సమావేశం వాయిదా

●ఎంపిడిఓ జర్నప్ప




పెద్దేముల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్15): సోమవారం జరగాల్సిన పెద్దేముల్ మండల సర్వసభ్య సమావేశాన్ని కోరం లేకా వాయిదా వేస్తునట్లు పెద్దేముల్ ఎంపీడీఓ జర్నప్ప తెలిపారు. తదుపరి సమావేశం ఎప్పుడు అనేది త్వరలో వెల్లడిస్తామని ఆయన తెలిపారు.

# సాదాసీదాగా సర్వసభ్య సమావేశం



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15): మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలోని సమావేశ మందిరంలో సంఘం అనిత రవీందర్ గౌడ్ అధ్యక్షతన సోమవారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. ఈ సమావేశంలో గ్రామాలలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధిపై స ఎంపిటిసిలు తమ సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ప్రగతి నివేదికను చదివి వినిపించారు.గ్రామాలలో విద్యుత్ సమస్యలు పేరుకుపోయాయని విద్యుత్ అధికారులు స్పందించకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సమావేశం దృష్టికి , ఎంపిటిసిలు తీసుకువచ్చారు. గత సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చిన సమస్యలు పరిష్కారం కాలేదని ప్రజా ప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. గ్రామాలలో కరెంట్ సమస్య తీవ్రంగా ఉందని అధికారులు స్పందించకపోవడంతో సమస్యలు తీవ్రమవుతున్నాయని ఎంపిటిసిలు సభ దృష్టికి తేగా సంబంధిత అధికారులు పొంతన లేని సమాధానాలు ఇవ్వడంతో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ స్వరూప వెంకట్రాంరెడ్డి, చైర్మన్ రవీందర్ గౌడ్, ఎంపీడీవో విశ్వ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.



# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరు

## చామల కిరణ్ కుమార్ రెడ్డి



తుర్కయంజాలు, మేజర్ న్యూస్ (మార్చి 15): పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరని, భువనగిరిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, తుర్కయంజాలు మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడలో గల బి.ఎం.ఆర్ సార్థ కన్వెన్షన్ హాల్ లో స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ విస్తృఎత స్థాయి సమావేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, కాంగ్రెస్ పార్లమెంట్ ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలకు ఎన్నికల దిశనిర్దేశం చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు కనీసం డిపాజిట్లు కూడ రావని, అధికారం కోల్పోయిన మూడు నెలల్లో ఆ పార్టీ భూస్థాపితం అయిపోయిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల హామీలతో అధికారంలోకి వచ్చి తిరుగులేకుండా అమలు చేస్తోందని అన్నారు. దేశంలోను ఇవే గ్యారంటీలతో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతోందని అన్నారు. ప్రతి పేదవాడికి న్యాయం జరిగేది ఇందిరమ్మ రాజ్యంలోనేన్నారు. కేసీఆర్ కల్లబొల్లి కథలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కేసీఆర్ స్థితి గతులు లేకుండా చేయడంతో గత అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీని ఇంటికి పంపారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ –బీజేపీ మధ్యే పోటీ ఉంటుందని, బీఆర్ఎస్ పార్టీ అడ్రెస్స్ లేకుండా పోతుందన్నారు. కులం –మతం అడ్డం పెట్టుకొని ఓట్లు అడగడానికి వస్తున్నారని, అలాంటి వారిని నమ్మొద్దని మండిపడ్డారు. కిరణ్ కుమార్ రెడ్డిని ఆశీర్వదించి ఓటేస్తే అభివృఎద్ధికి పాటుపడుతూ, పార్లమెంట్ లో ప్రజా గొంతుకనై సమస్యల పరిష్కారానికి కృఎషి చేస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ చామల కిరణ్ కుమార్ రెడ్డి యువకుడని, ఉస్తావంతుడని, చురుకైన నాయకుడన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీని అందించాలని కార్యకర్తలను కోరారు. బూత్ స్థాయి నుంచి ప్రతి కార్యకర్త క్రియాశీలకంగా పని చేయాలని సూచించారు. కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి ఎంపీగా గెలిపిస్తే అభివృఎద్ధి మరింత వేగవంతం అవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రోడ్డు అభివృఎద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, ఈసీ శేఖర్ గౌడ్, లక్ష్మిపతి గౌడ్, ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, భూపతిగళ్ల మహిపాల్, సామ భీంరెడ్డి, వంగేటి గోపాల్ రెడ్డి, కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, కొశికె ఐలయ్య, మర్రి మాధవి మహేందర్ రెడ్డి, వుల్లగుర్రం విజయానంద్ రెడ్డి, నారని శేఖర్ గౌడ్, గుండా ధనరాజ్, అభిషేక్ రెడ్డి, నియోజకవర్గంలోని మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపాలిటీల చైర్మన్లు, అధ్యక్షులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



బాలాపూర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15) చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన సతీమణి సీతా రెడ్డి కోరారు. సోమవారం బడంగ్పేట్ మున్సిపాలిటీలో మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బడంగ్ పేట్ ఇన్చార్జి కందుకూర్ జడ్పిటిసి బొక్క జంగారెడ్డి ఎంపీ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా రంజిత్ రెడ్డి సీతారెడ్డి తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజలతో మమేకమై కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను సమర్థవంతంగా అమలు చేస్తున్నందున కాంగ్రెస్ పార్టీ కి అండగా నిలబడి దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలకు వివరించారు. అనుభవజ్ఞుడైన రంజిత్ రెడ్డి ని గెలిపించి పార్లమెంటుకు పంపాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ, సోషల్ మీడియా, నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# కుబేర సినిమా టైటిల్ పై వివాదం

### టైటిల్ కాపీ కొట్టారంటు కోర్టును ఆశ్రయించిన నిర్మాత కరిమి కొండ నరేంద్ర



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్14): కుబేర సినిమా టైటిల్ వివాదం కోర్టు కెక్కింది. తమ సినిమా టైటిల్ ని కాపీ కొట్టారంటూ నూతన నిర్మాత, త్రిశక్తి ఎంటర్ప్రైజెస్ కరిమి కొండ నరేందర్ కోర్టును ఆశ్రయించారు. ఈ విషయంపై ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ. కుబేర అనే సినిమా పేరుతో గత సంవత్సరం నిర్మాత కరిమి కొండ నరేందర్ తెలంగాణ ఫిలిం ఛాంబర్ లో టైటిల్ రిజిస్టర్ చేసుకున్నారు. సినిమా షూటింగ్ పూర్తిచేసుకోని డబ్బింగ్ దశలో ఉందన్నారు. తాజాగా తమిళ నటుడు ధనుష్ హీరోగా, ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల రూపొందిస్తున్న సినిమా పేరు కూడా 'కుబేర'అని ఉంది. అయితే ఆ కుబేర టైటిల్ తమదని దాన్ని కాపీ కొట్టి సినిమా తీయడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు కరిమికొండ నరేందర్. ఇప్పటికే షూటింగ్ పూర్తయి, తెలంగాణ ఫిల్మ్ చాంబర్ లో రిజిస్టర్ చేసుకున్న సినిమా పేరుని ఎలా వాడుకుంటారని ఆరోపించారు. ఈ విషయంపై పలుమార్లు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ కు ఫిర్యాదు కూడా చేశామని, వాళ్ల నుంచి కూడా ఎలాంటి స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చివరి దశలో ఉన్న సినిమా టైటిల్ ని వెంకటేశ్వర సినిమా ఎల్ఎల్ పి అనే బ్యానర్ వాళ్లకు ఎలా కేటాయిస్తారని ప్రశ్నిస్తే, బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. కుబేర సినిమా టైటిల్ పై హైకోర్టును ఆశ్రయించినట్లు నరేందర్ తెలిపారు. తెలుగు చలనచిత్ర నిర్మాత మండలి లో నూతన నిర్మాతలపై జరుగుతున్న అన్యాయాలపై ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ వెంటనే స్పందించి మా టైటిల్ మాకు వర్తించేలా చర్యలు తీసుకోవాలని నరేందర్ కోరారు. అలా కాని పక్షంలో తాము ఎంతటి న్యాయపోరాటానికైనా సిద్ధమన్నారు.

# బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎంపీటీసీలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15 ) అమనగల్లు బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఇద్దరు ఎంపిటిసి సభ్యులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. బి ఆర్ ఎస్ పార్టీ నుంచి మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్న జక్కు. అనంత రెడ్డి, ఆకుతోటపల్లి ఎంపీటీసీ నిట్ట మంగమ్మ నారాయణ సోమవారం బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు, హైదరాబాద్ లోని ఎమ్మెల్యే స్వగృఎహంలో కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి నేతృఎత్వంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లురవి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని ఎమ్మెల్యే మాజీ ఎంపీ మల్లురవిలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. వారితో పాటు అమనగల్లు మండలం నుంచి 150 మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ప్రాంతీయ పార్టీల మనుగడ కష్టతరమైందని జాతీయ పార్టీలతోనే గ్రామీణ ప్రాంతాలు మరింత అభివృఎద్ధి చెందుతాయని నమ్మకంతో పాటు ఎమ్మెల్యే నియోజకవర్గన్ని అన్ని రంగాలలో అభివృఎద్ధి చేయడంతో పాటు.. గ్రామాలు మరింత అభివృఎద్ధి చెందుతాయని కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వైస్ ఎంపీపీ అనంత రెడ్డి, ఎంపీటీసీ మంగమ్మ నిట్ట నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్లు. రవిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. వారి వెంట టిపిసిసి సభ్యులు మైసిగండి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సూదిని రాంరెడ్డి, సుద్దపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, వస్పుల జంగయ్య, గుర్రం కేశవులు, జహంగీర్ అలీ, కృఎష్ణ నాయక్, జగన్, విజయ్ రాథోడ్, మెకానిక్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జయంతోత్సవాలు



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 15): బడంగ్పేట్ లోనీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో జాతీయ స్థాయి మహనీయుల జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అట్టడుగునుండి అత్యున్నత స్థాయి కెదిగిన ముగ్గురు మహనీయులు ఈ ఎప్రిల్ నెలలో జన్మించడం ప్రత్యేకంగా చెప్పవచ్చుఅన్నారు. ఈ మహనీయుల జయంతోత్సవాలు సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ రాధిక అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... జాతి కొరకు తమ జీవితాలను త్యాగం చేసి, ప్రపంచ వ్యాప్తంగా భారత ఖ్యాతిని చాటి, అట్టడుగునుండి వచ్చినా అత్యున్నత చదువులు చదివడమే గాక, లు, వెనుక బడిన వారి చదువులకై కృషి చేశారనీ తెలిపారు. ఆ మహనీయులు సంఘ సంస్కరణ వాదులుగా, సామాజిక ఆర్థిక సాంస్కృతిక, రాజకీయ రంగాల్లో అభివృద్ధి చెందునట్లు గా ప్రజలను చైతన్య పరిచారని ఆ మహనీయులను కొనియాడారు. వైస్ ప్రిన్సిపాల్ కెమిస్ట్రీ లెక్చరర్ బీ. అనిల్ కుమార్ మాట్లాడుతూ... మనిషి గా పుట్టి మనుషుల సర్వతో ముఖాభివృద్ధి పాటుపడీ మహనీయులు గా ఎదిగిన మహనీయులు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయులనీ, ప్రస్తుతించారు. అదేవిధంగా తెలుగు లెక్చరర్ డాక్టర్ అగ్రహారం ఛందోజి రావ్, ఎకనామిక్స్ లెక్చరర్ డాక్టర్ కరిముల్లా వీరు కూడా మహనీయుల కృషి ని, కీర్తిని ఘనంగా వివరించారు. ఈ కార్యక్రమంలో బోధనా బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# 150 గ్రాముల గంజాయి స్వాధీనం వ్యక్తి రిమాండ్



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15): గంజాయి సేవించే ఓ యువకుడిని అరెస్టు చేసిన సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఇబ్రహీంపట్నం మార్కెట్ యార్డ్ వెనకాల రాకేష్(19) అనే యువకుడు 150 గ్రాముల గంజాయిని తీసుకెళ్తుండగా అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసారు. అనంతరం యువకుడ్ని కోర్టుకు హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు తెలిపారు. ఈ పోలీస్ ఆపరేషన్ లో ఎస్సైలు మారయ్య, మైబెల్లి , హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, కానిస్టేబుల్లు శ్రీను, పవన్ లు ఉన్నారు.

# నజిక్ సింగారంలో చలివేంద్ర కేంద్రం ఏర్పాటు : మహమ్మద్ జావిద్



యాచారం మేజర్ న్యూస్( ఏప్రిల్ 15) యాచారం మండల పరిధిలో నజిక్ సింగారంలో మహమ్మద్ జావిద్ ఆధ్వర్యంలో చలివేంద్ర కేంద్రాన్ని ప్రారంభించారు. సోమవారం అనంతరం ఆయన మాట్లాడుతూ... వేసవిలో ఎండలు తీవ్రంగా ఉండటం వలన గ్రామ ప్రజలకు దాహం తీర్చడానికి చలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేయడంలో ఆయన ఆనంద వ్యక్తం చేశారు. అన్ని దానాల కన్నా నీళ్ల దానం గొప్పదని అభిప్రాయపడ్డారు. ప్రజలందరూ త్రాగునీరును సద్వినియం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు. యువకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల కళ్యాణం చూసొద్దాము రారండి

● నేటి నుండి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు ● చారిత్రకంగా ప్రసిద్ధ దివ్య క్షేత్రంగా జుంటుపల్లి శ్రీరామ క్షేత్రం


మూల విరాట్


23 అడుగుల ఏకశిల హనుమాన్విగ్రహం


చైర్మన్ జె. హన్మంతురావు దేశ్‌ముఖ్


మహా వృక్షం

యాలాల్, మేజర్‌న్యూస్ పరిధిలోని జుంటుపల్లి గ్రామ చివరిలో దట్టమైన అడవి ప్రాంతంలో కొండపై వెలసిన శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు (జాతర)తేది 16-04-2024 మంగ ళవారం ఉ10:15నిలకు ధ్వజారోహణం,ఆ రాత్రి 10:15నిలకు ఎదుర్కోలుతేది 17-04-2024 బుధవారం ఉ 11:31నిలకు శ్రీవారి కల్యాణోత్సవం రాత్రి 9:55నిలకు విమాన రథోత్సవం 18-04-2024 గురువారం మధ్యాహ్నం 3:35నిలకు పెరుగు బసంతం వసంతోత్సవం శేషవాహన సేవ తేది 19-04-2024 శుక్రవారం ఉ10:25 నిలకు శ్రీ మహాలక్ష్మి పూజ హరికథ కాలక్షేపం అన్నదానం ఉత్సవ సమాప్తి జరుగును. ఈ ఆలయం తాండూర్ నియోజకవర్గం నుండి 12 కిలోమీటర్ల దూరంలో కొడంగల్ వెళ్లే మార్గంలో జుంటుగిరిలపై 800 సంవత్సరాల క్రితం వెలసిన అప్పటి ఈ ప్రాంతం దట్టమైన అభయ అరణ్యం ఉండేది. ఈ అరణ్య ప్రాంతానికి యాదవ వంశమున జన్మించిన ఇద్దరూ అన్నదమ్ములు వెంకట ఉద్దండరావ్ కృష్ణ,ఉద్దండరావు గోవుల కాపరులుగా ఉంటూ తమ గోమందాలతో పాటు తరచూ ఈ ప్రాంతానికి వేటకై వచ్చేవారు. అయితే ఒక రోజు ఆ అడవి ప్రాంతంలో తమ గోవులు తప్పిపోవడంతో వేటలో సైతం విఫలం కావడం సకాలంలో గోవులు దొరకకపోవడంతో వంటి పరిమాణాల వల్ల ఆరోజు రాత్రికి అడవి ప్రాంతంలోనే ఉండవలసిన పరిస్థితి ఏర్పడింది. అందువల్ల జుంటు గిరిలా క్రింత ఓ మేడి చెట్టు క్రింద నిద్రించారు ఆ సమయంలో శ్రీ సీతారామచంద్రస్వామి వెంకట ఉద్దండరావుకు స్వప్నంలోకి వచ్చి వారు నిద్రిస్తున్న పక్కనే ఉన్న కోనేరులో నేను నాన్న విషయాన్ని తెలిపినట్లు నిద్ర లేచిన తర్వాత వెంకట ఉద్దండరావు తమ్ముడైన కృష్ణ ఉద్దండరావుతో తెలిపిన ముఖ మార్చిన గురించి పక్కనే ఉన్న పుష్కరిణి లోకి వెళ్లి రెండు చేతులతో నీరు తీసుకోగా ఓ శిలాఫలకం చేతుల్లోకి వచ్చింది దాన్ని రాయిగా భావించి కోనేరు గట్టుపై ఉంచి మళ్లీ నీటిలోకి వెళ్లి నీటిలోకి రెండు చేతులను ముంచగా మరో శిలాఫలకం వచ్చింది. ఇలా మూడుసార్లు వచ్చినప్పటికీ వాటిని రాళ్లగా భావించి వారు వారి కార్యక్రమంలో నిమగ్నమైనారు. వారు మళ్లీ అదే రోజు రాత్రి కోదండపాణి పై వారికి స్వప్నంలోకి వచ్చి ఉదయం మీ చేతుల్లోకి వచ్చిన శిలాఫలకాలు అవి రామ లక్ష్మణ సీతమ్మలవిగా వారికి తెలియపరచడం జరిగింది. ఆ మూర్తులను గిరి పైకి తెచ్చి సాలిగ్రాంతో కూడిన ఆదిశేషులతో కూడిన శిలకు ప్రతిష్టాపనకు గాని ఆలయ నిర్మాణానికి గాని వారి వద్ద ధనము లేదు ధాన్యం లేదు శక్తి లేదు భక్తి మాత్రమే మిగిలింది అప్పుడు వెంకట ఉద్దండరావు బాల బ్రహ్మచారిగా ఉన్నాడు. ఆ స్వామియే ప్రత్యక్ష దైవంగా భావించి మందిర నిర్మాణాన్ని ప్రారంభించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వచ్చి ఎవరి కష్టమునకు వారు మట్టి బొడ్డేలు కట్టడం ఆరంభించారు. వారి వారికి అందులో తగ్గిన కూలి మాత్రమే దొరికింది అయితే అప్పట్లో జాగిర్ధర్ పాలన కొనసాగుతుంది. కనుక అనుమతి లేనిదే మందిర నిర్మాణం చేస్తున్నందున అధికారులు వెంకట ఉద్దండరావును చెరసాలలో వేసి బంధించి తాళం వేయడంతో తాళలు విడివిడిగా పడినవి అప్పుడు అధికారులు విషయాన్ని జగిర్ దారుకు తెలపగా అది చూసి 'గిర్ధర్ ఆశ్చర్యానికి గురై వారి భక్తికి మెచ్చి 'ంటుపల్లి జాగీర్దార్ ను వెంకట ఉద్దండరావును ఇన్నాముగా రాసి ఇచ్చినారు అప్పటినుండి అతడు బ్రహ్మచారిగా ఉంటూ తన తమ్ముడు కృష్ణ ఉద్దండరావుకు వివాహం జరిపించి వెంకట ఉద్దండరావు జమిందారుగా ఉంటూ స్వామివారికి ద్వికాల పూజలు చేస్తూ పూజారిగా నిలిచారు. అప్పటినుండి ఆనవాయితీగా వారి వంశకులే దేవాలయ కార్యక్రమాలకు ప్రతి సంవత్సరము 8వ తరం వారు అలయ కార్యక్రమాలు నిర్వహిస్తారు కాగా ఈసారి హనుమంతరావు ఆలయ చైర్మన్‌గా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ మేనేజర్ బాలరాజు తెలిపారు వ్యవస్థాపక ధర్మకర్తల మండలి అధ్యక్షతన ఆ మండలి జే హనుమంతరావు దంపతుల చేతుల మీదుగా అయోధ్య నగరదీశ్వరులు దశరథ మహారాజు జేష్ట పుత్రుడు శ్రీరామచంద్రమూర్తి కి మిథిలాలోన నగరదీశ్వరులు జనక మహారాజు ఏకైక పుత్రిక సీతాదేవిని ఇచ్చి ఈనెల 17న శ్రీరామనవమి సందర్భంగా వివాహము జరుపుచున్నారు. అయితే ఈ ఆలయంలో ఆలయ ప్రాంగణంలో ఆలయ చుట్టుపక్కల అనేక విశేషాలు దాగి ఉన్నాయి స్వామి వారి నాభి నుండి తీర్థం రావడం అనేది ఇప్పటికీ ఎప్పటికీ తెలియని రహస్యమే స్వామి వారి మూల శిలాల్లో కాళ్ల వరకు ఆంజనేయస్వామి అవతారం పైన వరకు లక్ష్మీనరసింహస్వామి అవతారంగా, కంఠం పైన ఆదిశేషుడు అవతారం తర్వాత సాలిగ్రాం నాలుగవ అవతారం కలిపి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంగా వెలసింది అలాగే పూజారి వరదరాజ్ జోషిల ద్వారా విశిష్ట గురించి వింటే ఆచార్యమేయక తప్పది, గాడిదొన విశిష్టత ఆదివారం అమావాస్య తో పాటు పర్వదినాలలో పిల్లలు కాని వారు సోమిరెడ్డి తగిలిన పిల్లలు ఇతరత్రా రుగ్మతలు కలవారు ఆ దోనలో స్నానాలు చేసుకొని వారి వారి శరీరాలపై ఉన్న బట్టలను అక్కడే వదిలేసి స్వామివారి పుష్కరిలో స్నానం చేసుకొని స్వామివారికి దర్శించుకుంటారు. మహా వృక్షం విశేషం ఉదయం నాలుగు గంటలకు చెట్టుకు మొగ్గలు వేయడం రాత్రి 12 గంటలకు పుష్పాలుగా మారి ఉదయం సూర్య రష్మీ కంటే ముందు స్వామివారి పూజ సమయానికి ఆ పువ్వులు రాలిపోవడం జరుగుతుంది. అయితే ఇలాంటి వృక్షం తమిళనాడు రాష్ట్రంలో రామేశ్వరంలో ఉన్నట్లు తెలుస్తుంది. ఈ వృక్షంకు పేరు లేకపోవడం ఆశ్చర్యం ఆ వృక్షంపై సైంటిస్టులు పేరు కనుక్కోకపోవడం విశేషం రాములవారు సీతమ్మను లంక నుండి తీసుకొని ఈ మార్గం గుండెనే వెళ్లడం జరిగిందని తెలుస్తుంది ఇందుకు నిదర్శనం గుడికి వాయువు దిశలో ఒక పెద్ద బండరాయి గలదు ఆ బండకు రాములవారు బాణం కొట్టగా ఆ బండ బాన ఆకారంలో చిలి చివరికీ నీళ్ళు ఉద్భవించాయి ఆ నీటిని సీతమ్మ వారు స్నానం ఆచరించుకొని వెళ్లారు రెండు కోనేరుల మధ్యలో వెలసిన బ్రహ్మసూత్రం కలిసిన శివలింగం ప్రతిష్టాపన చేసి పూజ కార్యక్రమం చేశారు అందుకే దానిని సీతమ్మ గాడి దోనగా పేరుగాంచింది. ఈ గాడిదొవలో ఎప్పటికీ నీళ్లు ఉంటాయి, గత 40 సంవత్సరాలు నుండి పగిడిపల్లి గ్రామనికి చెందిన ఎఫ్ ఎస్ గిరి బిల్డర్ (పూణే) అన్నదానం నిర్వహిస్తారు.


గాడి ధోన

# శ్రీ ఉమీయా మాత విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ అమ్మవారిని దర్శించుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



మేడ్చల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15) :మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామ పంచాయతీ పరిధిలో గల గోసాయిగూడ గ్రామంలో నూతనంగా నిర్మించినటువంటి శ్రీ ఉమీయా మాత ఆలయాన్ని రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరై ఆలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వేద పండితులు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో నివసించే గుజరాతీ కుటుంబ సభ్యులు తమ ఆరాధ్యదైవంగా పూజించే శ్రీ ఉమీయా మాత ఆలయా ప్రాణ ప్రతిష్ఠపన చేశారు. రాజస్థాన్ నుండి తెచ్చిన పాలరాతితో ఈ ఆలయ నిర్మాణాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. 100 సంవత్సరాలకు పైగా ఆలయం పటిష్టంగా ఉండే విధంగా ఆలయ నిర్మాణాన్ని జరిపినట్లు చెప్పారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క సతీమణి నందిని శ్రీ ఉమియా మాతను దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు క్రాంతి లాల్ పటేల్, ఉపాధ్యక్షుడు జయంత్ పటేల్, ప్రధాన కార్యదర్శి హంసరాజ్ పటేల్, కోశాధికారి నాన్నలాల్ పటేల్, ప్రచార కార్యదర్శి కార్యదర్శి జశ్వంత్ సురాణి, విదేష్ జాగిర్ధర్, గ్రామ మాజీ సర్పంచ్ బాబు యాదవ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జుంటుపల్లి శ్రీసీతారామచంద్ర స్వామి కళ్యాణం... రమణీయం



యాలాల్, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 15)ః శ్రీరామనవమి పర్వదినానికి మండలంలోని జుంటుపల్లి సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలకు ఆలయం ముస్తాబయింది. ఈనెల 16-04-2024 నుంచి తేది 18 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు శ్రీరామనవమి పర్వదినానికి పురస్కరించుకొని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయం చైర్మన్ జే హన్మంత్ రావు ఆలయ మేనేజర్ బాలరాజ్ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం ముస్తాబయింది. శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ గ్రామస్తులు ఏర్పాట్లు చేశారు. ఈ ఉత్సవాలకు తాండూరు నుండి ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడవనున్నాయి. ఉత్సవాలకు తాండూరు నియోజకవర్గంతో పాటు కర్ణాటక,మహారాష్ట్ర నుండి పెద్ద సంఖ్యలో భక్తులు కళ్యాణంలో పాల్గొంటారు. బ్రహ్మోత్సవ జాతర ఏర్పాట్లును పర్యవేక్షించిన తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, తాండూరు రూరల్ సీఐ అశోక్ గౌడ్,యలల్ ఎస్ఐ శంకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీస్ బలగాలను రప్పిస్తున్నట్లు తెలిపారు

# జనగాం గ్రామంలో నాగిరెడ్డి కుంటను సందర్శించిన ఇరిగేషన్ ఏఈ నవీన్

● చెరువు కట్టను తవ్వితే చర్యలు తప్పవు ● ఇరిగేషన్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని ఏఈ నవీన్ వెల్లడి

పెద్దేముల్,మేజర్‌న్యూస్(ఏఫ్రిల్15)ఃపెద్దేముల్ మండల పరిధిలోని జనగాం గ్రామంలో నాగిరెడ్డి కుంటా కట్టను తూమును అలుగును ద్వంసం చేస్తున్న వ్యక్తులు అన్న కథనం సూర్య దిన పత్రికలో ప్రచురిత మైనా విషయం అందరికీ విధితమే.కావున ఇరిగేషన్ అధికారులు అట్టి చెరువును సోమవారం సందర్శించారు.అక్కడ కొందరు వ్యక్తులు చెరువు కట్టను తవ్వి చదును చేసిన విషయాన్ని గమనించి.. ఇరిగేషన్ అధికారులు సదరు కట్టను తవ్విన వ్యక్తిని పిలిచి ఇక ముందు చెరువు కట్ట జోలికి వెల్లవద్దని, చెరువు కట్టను తవ్వితే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇరిగేషన్ ఎ ఈ వెంట వర్క్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, రైతులు దస్తప్ప, చంద్రయ్య తదితరులు ఉన్నారు.


చెరువు కట్టను పరిశీలిస్తున్న ఇరిగేషన్ అధికారులు.

# నేడు పరిగిలో రక్తదానం శిభిరం

● పెద్ద ఎత్తున రక్తదాన శిభిరంలో పాల్గొనాలి

● ఎస్ఐ ఆనంద్‌కుమార్



దోమ, మేజర్ న్యూస్ (ఎప్రిల్ 15)ః

పరిగి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎస్.పి. కోటి రెడ్డి ఆదేశానుసారం నేడు పరిగి పట్టణంలో ఏబి ఏస్ ఫంక్షన్ హాల్ (ఎ.బి.ఎస్. ఫంక్షన్ హాల్)లో "రక్త దాన శిబిరంను" నిర్వహించనున్నట్లు దోమ ఎస్ఐ ఆనంద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున యువకులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేసి ప్రానధాతలు కావాలని కోరారు.

# వికసిత్ భారత్ ప్రణాళికను సాధికారం చేయాలి

## • తెలంగాణ గవర్నర్ సిపి రాధా క్రిష్ణన్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/షామీర్ పేట మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15)ః వికసిత్ భారత్ ప్రణాళికను సాధికారం చేసే దిశగా విశ్వ విద్యాలయాలు కృషి చేయాలని రాష్ట్ర గవర్నర్ సి.పి.రాధా క్రిష్ణన్ అన్నారు.ఇక్ఫాయ్ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేష న్ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో, మూడు రోజుల పాటు లియోనియా కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించనున్న అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ వీ.సీ ల 98వ, వార్షిక జనరల్ బాడీ సమావేశం, జాతీయ సదస్సు ను సోమవారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సి.పి.రాధా కృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిం చారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ... దేశాభివృద్ధికి తోడ్పడుతున్న విద్యారంగానికి ఉప కులపతులు చేస్తున్న సేవలను కొనియాడారు. దేశంలోని విశ్వవిద్యాలయాలన్ని విద్యార్థుల ప్రతిభకు సాన బెట్టి, పోటీ ప్రపంచంలో విజయం సాధించేలా తీర్చి దిద్దాలని సూచించారు. ఉన్నత విద్యకు సంబంధించి నిరంతర మార్పులు, చేర్పులు చేసేందుకు కృషి చేస్తున్న ఏఐయూ సంస్థను అభినందించారు.భారత ప్రధాని నరేంద్ర మోడి గారి వికసిథ్ భారత్ ప్రణాళికను సాధికారం చేసే దిశగా విశ్వ విద్యాల యాలు కృషి చేయాలని గవర్నర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్ర మానికి ఏఐయూ ప్రతినిదులు, దేశంలోని వివిధ విశ్వవిద్యాలయ ఉపకుల పతులు సుమారుగా 500 మంది ఆఫ్ లైన్‌లో మరియు ఆన్ లైన్‌లో పాల్గొన్నారు. అలాగే 79 మంది విద్యావేత్తలు కలిసి రచించిన సస్ టైనబుల్ గ్రోత్ అనే గ్రంథాన్ని గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఆవిష్కరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ గవర్నర్ సిపి రాధా క్రిష్ణన్



# ఎన్నికల షెడ్యూల్ వెలుబడిన నాటి నుండి రూ. 4.78 కోట్లు సీజ్

## మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధిమేజర్ న్యూస్ (ఏప్రిల్,15):మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లాలో లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుండి ఇప్పటి వరకు రూ.4,78,71,931/- నగదు సీజ్ చేయడం జరిగిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతమ్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ ఎస్ టి, పోలీస్ శాఖ, ఎక్సైజ్ శాఖ , బృందాల ద్వారా ఇప్పటి వరకు రూ.3 కోట్ల 94 లక్షల 77వేల 276/- నగదుతో పాటు 83 లక్షల 94 వేల 655 రూపాయల విలువ గల ఆభరణాలు, ఇతర వస్తువులు, సీజ్ చేశారు,4 వేల 802 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకున్నట్లు , ఎక్సైజ్ శాఖ వారు 312 మందిపై కేసులు నమోదు చేసి, 326 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.23 బెల్ట్ షాపులను క్లోజ్ చేయడం జరిగిందని తెలిపారు . పోలీస్ శాఖ ద్వారా 897 లైసెన్స్ ఆయుధాలను డిపాజిట్ చేయడం జరిగిందని,472 అఖీఖఈ ద్వారా కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.753 మంది బైండోవర్ చేశారు.ఎన్నికలకు సంబంధించిన నగదు, ఇతర వస్తువుల పై 59 ఫిర్యాదులు రాగా,37 గ్రీవెన్స్ కమిటీ ద్వారా రిలవెంట్ డాక్యుమెంట్స్ తో 2 కోట్ల 86 లక్షల 53 వేల 450 రూపాయల విలువ గల ఆభరణాలు, రిలీజ్ చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల, అధికారి కలెక్టర్ గౌతమ్ తెలిపారు.

# వసూల్ రాజా... ఏఎస్ఐ సంజీవ్ రావు!

## • ఫిర్యాదుదారులను పీడించి వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణాలు




ధారూర్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15):ధారూర్ పోలీస్ స్టేషన్ లో వసూళ్ల రాజాగా మారిన ఏఎస్ఐ సంజీవ్ రావు.పోలీస్ స్టేషన్ కు న్యాయం చేయాలని ప్రజలు పోలీసుల పై నమ్మకంతో,భరోసాతో వస్తుంటారు. కానీ ధారూర్ పోలీస్ స్టేషన్ లో మాత్రం దానికి భిన్నంగా ఉంది.అయితే పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదుదారులు వచ్చిన వారిని ఎవరిని వదిలిపెట్టకుండా ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణాలు బలంగా వినిఫిస్తున్నాయి.సార్ చెప్పిండు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేసి వసూళ్ల రాజాగా మారాడు.ఇవే కాకుండా మండల పరిధిలో కిరాణా కిళ్ళీ కొట్లలో మద్యం విక్రయించే వారిని బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నట్లు కూడా ఆరోపణాలు వస్తున్నాయి. డబ్బులు ఇస్తే మధ్యాన్ని విక్రయించుకోండి అని దుకాణ దారులకు భరోసా కల్పిస్తున్నట్లు తెలుస్తుంది.నాగారం గ్రామంలో ఓ బెల్టుషాపు యజమాని వద్ద 2 కాటన్ ల మద్యం పట్టుకొని డబ్బులు డిమాండ్ చేసి వదిలిపెట్టినట్లు విస్వసనీయ సమాచారం.ఎబ్బనూర్ గ్రామంలో మద్యం చేస్తున్న వారి నుండి డబ్బులు వసూలు చేసినట్లు సమాచారం.ఇంత జరుగుతున్న ఉన్నత స్థాయి అధికారులు మాత్రం తెలియనట్లు ఉంటున్నారు.ఇప్పటికైన అతనిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ప్రజల విశ్వాసమే కాంగ్రెస్‌కు నమ్మకం

## చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సతీమణి సీతా రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 15): బడంగ్పేట్ గడప గడప ప్రచారంలో ప్రజల విశ్వాసమే కాంగ్రెస్ పార్టీకి నమ్మకమని చేవెళ్ల ఎంపీ అభ్య ర్థి గడ్డం రంజిత్ రెడ్డి సతీమణి సీతా రెడ్డి అన్నారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బడంగ్పేట్ గ్రామంలో చేవెళ్ళ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డా. గడ్డం రంజిత్ రెడ్డి సతీమణి గడ్డం సీతా రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో టిపిసిసి ప్రధాన కార్య దర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. మేయర్ పారిజాతా రెడ్డి మాట్లాడుతూ... బడంగ్ పేటలో కాంగ్రెస్ పార్టీ కి నమ్మకస్తులు ఉన్నారని తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి కులవృత్తులు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు. గడ్డం సీతా రెడ్డి మాట్లాడుతూ... యువకులంద రూ, కుల వృత్తులు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల మీద నమ్మకంతో పూర్తి విశ్వాసం చూపిస్తున్నారని అన్నారు. ప్రజల విశ్వాసమే మా నమ్మకమని ఆమె తెలిపారు. పలు నియోజకవర్గాల్లో గడపగడప ప్రచారం చేస్తున్న సందర్భాల్లో ప్రజలందరూ మద్దతు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ అధ్యక్షుడు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు పెద్ద బావి సుదర్శన్ రెడ్డి, రాళ్ల గూడెం సంతోష శ్రీనివాస్ రెడ్డి, ఎర్ర జైహింద్, మాజీ జెడ్పీటీసీ బంగారు సత్యనారాయణ, మర్రి హన్మంత్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, బోయపల్లి వెంకట్ రెడ్డి, రామిడి కృష్ణ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, చప్పిడి సంతోష్ రెడ్డి, కుంచే నాగేందర్ గౌడ్, రవికాంత్ రెడ్డి, పేతుల ఆనంద్ రెడ్డి, సామ భాస్కర్ రెడ్డి, సామ ప్రభాకర్ రెడ్డి, అఫ్జల్, మహమూద్ భాయ్, పెద్ద బావి సుదర్శన్ రెడ్డి (బాబు), సామ వరుణ్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



# పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డ 29 తులాల బంగారం 2 లక్షల నగదు



వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

దారూర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15)ః మండల కేంద్రంలోని కోట్ పల్లి ఎక్స్ రోడ్ వద్ద సోమవారం 12:30. గంటల సమయంలో వాహనాలను తనిఖీ చేయగా తాండూర్ పట్టణానికి చెందిన కే.మనోహర్ తండ్రి ఓగారం, ఎక్స్ యువి కార్ నంబర్ టిఎస్ 34డి1800 మహేంద్ర కారులో 29తులాల 2గ్రాముల బంగారం విటి విలువ 18,14, 240. రూపాయలు,3.12కేజీ ల వెండి వీటి విలువ 2,11,600రూపాయలు ఉంటుందని వీటిని సీజ్ చేసారు. మరొకటి బ్రీజా కార్ నంబర్ టిఎస్ 08 ఈయు2781 కారులో తాండూరు పట్టణానికి చెందిన కాజా షయిజన్ పటేల్ తండ్రి పేరు ఉస్మాన్ మియా పటేల్ 20 సంవత్సరాలు ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న 02 లక్షల రూపాయలను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.

# భగవంతుని కృపతో ప్రజలు చల్లగా ఉండాలి

## ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 15): భగవంతుని కృపతో ప్రజలు ఆశీస్సు లు ఉండాలని ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి తెలిపారు.సోమవారం కందుకూరు మండల దాసర్లపల్లి తండాలోశ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి నూతన దేవాల యంలో ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు లక్ష్మీనర్సి ంహారెడ్డి, ఆనేగౌని అంజయ్యగౌడ్, కరుణాకర్ రెడ్డి, ఎంపీటీసీలు ఇందిరదేవేందర్, రాజశేఖర్‌రెడ్డి,సురేష్, డైరెక్టర్లు ఆనంద్, దేవిలాల్, సామ ప్రకాష్ రెడ్డి, నాయకులు సామయ్య బర్కం వెంకటేష్, రామకృష్ణ, సురదర్శన్‌రెడ్డి, కృష్ణా రెడ్డి, నవీన్, గణేష్, రవీందర్, లక్ష్మణ చారీ, వెంకట్‌రెడ్డి,రవి, తదితరులు పాల్గొన్నారు.

# పాల్మాకుల్ ఏటీఎం మిషన్ పగులగొట్టి 18లక్షల నగదు చోరీ



శంషాబాద్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 15) : శంషాబాద్ మండల పరిధిలోని పాల్మాకు ల్ గ్రామంలో వున్న ఎస్‌బీఐ ఏటీఎం పగుల గొట్టి 18 లక్షల చిల్లర నగదును దుండ గులు జరిగింది. 14 ఏప్రిల్ ఆదివారం రోజు సాయంత్రం 4గంటల సమయంలో సీఎమ్మెస్ కంపెనీకి చెందిన నగేష్ అనే వ్యక్తి పాల్మాకుల్ గ్రామానికి చెందిన స్టేట్ బ్యాక్ ఆఫ్ ఇండియాకు చెందిన ఏటీఎం మిషన్ ఐడి4 టి1బివై003026317 నెంబరుగల మిసన్‌లో 21,00,000-00లు అక్షరాల ఇరవైఒక లక్షల రూపాయల నగదు నింపారు. అనంతరం 15 సోమవారం దయం 1:59 నిమిశాలకు ఆ ఏటీఎం మిషన్‌ని పగులగొట్టి అందులో అప్పటికే 2,00, 100-00రూపాయల వరకు వితిడ్రాకాగా మిగతా మిగిలిన 18,99. 900-00లక్షల రూపాయలు దొంగిలిం చడం జరిగింది. అర్ధరాత్రి గుర్తుతెలియ ని వ్యక్తులు ఏటీఎంలోకి చొరబడి అక్కడవున్న సీసీ కెమెరాలు పగులగొట్టి, గ్యాస్ కట్టర్ సహాయంతో ఏటీఎం మిషన్‌ని పగులగొట్టి అక్కడున్న 18.99 లక్షల నగదు, ఒక వీ-సాట్ డెమో బాక్సును దొంగిలించారు. ఈ విషయం తెలుసుకున్న శంషా బాద్ పోలీసులు దర్యాప్తు నిర్వహించి ఈ చర్యకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు తెలియచేశారు.



# ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతోంది

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఘట్కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి



ఘట్కేసర్, మేజర్ న్యూస్(ఏప్రిల్, 15):గత భారాస ప్రభుత్వం చేసిన విచ్చిలవిడి అవినీతి నియంతృత్వ పోకడలతో సాగించిన పాలనా వైఫల్యాల కారణంగా ఏర్పడిన వ్యక్తిరేకతను కొన్ని కృత్రిమ ప్రచారాల ద్వారా నిజమైన ప్రతిపక్షంగా బిజెపి పార్టీ చేసిన పోరాటాలను మారిపించేలా పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పడికట్టు పదజాలంతో ఇష్టారీతిన ఊకదంపుడు ఉపన్యాసాలకు తోడు ఇబ్బడిముబ్బడిగా హామీలతో తెలంగాణలో బొటాబొటి మెజారిటీ అధికారంలోకి వచ్చిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఘట్కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. ఘట్కేసర్ లోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ సమాజానికి 6 గ్యారంటీల పేరుతో ఇచ్చిన హామీల్లో 13 అంశాల్లో కేవలం మూడు మాత్రమే కంటి తుడుపుగా ప్రారంభించి,వాటి కూడా ఆదరాబాదరాగా అమలు ప్రారంభించి నేడు మళ్ళీ మాటల గారడీతో ప్రజల్ని మోసం చేస్తున్న అంశాన్ని తెలంగాణ సమాజం గుర్తిస్తుందన్నారు.

కాంగ్రెస్ పార్టీ గత భారాస పార్టీ లెక్కనే పేద ప్రజలకు ప్రభుత్వ పథకాల అమలుకు ప్రామాణికం వంటి రేషన్ల కార్డులో జారీ చేయకుండా అదారాబాదరాగా అమలు ప్రారంభించిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్,గ్యాస్ రాయితీ వంటి వాటిలో లక్షలాది మంది ప్రజలు వాటి పలాలకు దూరంగా ఉన్నారని తెలిపారు. రైతులకు పెంచి ఇస్తానన్న రైతు బంధు లేక ఒకవైపు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయకపోవడం వల్ల పెట్టుబడి సాయం లేకుండా ఇబ్బందులు పడుతూ పండించిన పంటకు 500 రూపాయల బొనస్ అమలు లేకుండా పంట కొనుగోలు కేంద్రాలు తెరవకుండా ఇష్టారీతిన పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఏం ముఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి వస్తుందని ప్రశ్నించారు. మేడ్చల్ నియోజకవర్గానికి సంబంధించి గత ప్రభుత్వంలో అసమర్ధుడిగా కొనసాగి కోట్ల రూపాయల అక్రమ సొమ్ముతో గెలిచిన మల్లారెడ్డి వల్ల జరిగిన నష్టం మళ్ళీ ఇప్పటికీ కూడా కొనసాగుతున్నట్లు కనిపిస్తుందన్నారు.

తెలంగాణ ముఖ్యమంత్రిగా కాకముందు ఈ ప్రాంతానికి ఎంపిగా కొనసాగిన వ్యక్తి ముఖ్యమంత్రి కాగానే కొడంగల్ నియోజకవర్గానికి కోట్లాది రూపాయలతో డిగ్రీ,పాలికెక్నిక్,మెడికల్ కాలేజీలు వందల కోట్లతో శంకుస్థాపనలు చేసిన రేవంత్ రెడ్డి మేడ్చల్– ఘట్కేసర్ ప్రాంతాలకు అనేక సంవత్సరాలుగా ఉన్న డిగ్రీ కలశాలలను మాత్రం ఇవ్వలేదని విమర్శించారు.

కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన సిఆర్ఐఎఫ్ (సెంట్రల్ రోడ్ ఇన్ఫ్రాస్టక్చర్ ఫండ్) ఫండ్స్ 675 కోట్లలో ముఖ్యమంత్రి,మంత్రులు, స్పీకర్ నియోజకవర్గాల కు మాత్రమే నిధులు కేటాయింపు చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన కాంగ్రెస్ పార్టీ నేతలకి మేడ్చల్ పట్ల గత ఎంపిగా ఆదరించిన ప్రజలకు అన్యాయం చేస్తున్న అంశం పట్ల ఈ ప్రాంత కాంగ్రెస్ నాయకులు సిగ్గుతో తలదించుకోవాలన్నారు. గతంలో ఆసియాలోనే అతిపెద్ద మానవ వ్యర్థాలతో కలుషిత ప్రాంతం దానిపై తప్పక ప్రజలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి ఇప్పటికీ అక్కడ ఉత్పత్తి చేస్తున్న వ్యర్థాలకు అదనంగా ఇంకా చెత్తను తెచ్చి విద్యుత్ ఉత్పత్తి చేసేలా చర్యలు తీసుకోవడం అంటే అక్కడ ఇంకా కాలుష్యాన్ని పెంచి పోషించి జవహర్ నగర్ ప్రజల జీవితాలను మరింత దిగజార్చడం తప్పించి మరొకటి కాదన్నారు.

ప్రశ్నించే గొంతుక పేరుతో మల్కాజ్ గిరి ఎంపిగా గెలిచి ఇక్కడ ప్రజల కొరకు ఎన్నడూ ప్రశ్నించకపోగా ఎంపి పరిధిలోని స్థానిక సంస్థల సమావేశాలలో ఎన్నాడు పాల్గొనని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కొరకు రహస్య మిత్రుడు భారాస బోయిన్ పల్లిలో కేటాయించిన భూమిలో కార్యాలయ నిర్మాణం కొరకు మాత్రం అది మార్చిన కంటోన్మెంట్ బోర్డు సమావేశానికి హాజరై నిర్మాణ అనుమతుల విషయం మాట్లాడడం తప్పించి ఇక్కడి ప్రజల పక్షాన ఏ నాడు గొంతు వినిపించిన పాపన పోలేదని, ఈ విధమైన తన ప్రభుత్వ వైఫల్యాలను కప్పి పుచ్చుకునేలా రోజుకొక కుంభకోణం విచారణ అంటూ లీకులు ఇస్తూ పూట గడుపుతున్నారని అన్నారు.

దేశంలో గత పది సంవత్సరాలుగా స్వచ్ఛమైన భద్రతతో కూడిన పాలనను అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశంతో పాటు మల్కాజిగిరి ప్రాంతం అందునా మేడ్చల్ నియోజకవర్గం పరిధిలో అన్ని గ్రామ పంచాయితీలు మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో వందలాది కోట్లతో కేంద్ర ఆర్థిక సంఘం నిధులు కేటాయించి ఆయా ప్రాంతాల అభివృద్ధి కొరకు ఇతోధికంగా సహాయం చేయడం జరిగిందన్నారు.

2020 లో వచ్చిన ప్రపంచ విపత్తు కరోనా మహమ్మారిని అరికట్టేందుకు పేద ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం సరఫరా మొదలు ఉచిత వ్యాకినేషన్ వంటివి మోడీ వల్లనే సాధ్యమైందని, 2005 లో లాలు ప్రసాద్ రైల్వే శాఖ మంత్రిగా కేటాయించి దీర్ఘకాలం నత్తనడకన సాగిన మేడ్చల్ ఘట్కేసర్ ఎంఎంటీఎస్ రైలు సౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వ సహకారం లేకుండా కూడా పూర్తి చేసి ప్రజలకు అందించినట్లు గుర్తు చేశారు.ఆత్మనిర్భర్ భారత్ స్కీం కింద రైతు ప్రాథమిక సహకార సంఘాలు సొంత కాళ్లపై నిలబడేలా కమర్షియల్ కాంప్లెక్సు గోడాన్ నిర్మాణాలకు వడ్డీ లేకుండా ఒక్కో సహకార సంఘానికి కోటి నుండి రెండు కోట్ల వరకు రుణాలను మంజూరు చేయడం జరిగిందని, ఈ పథకం వల్ల మేడ్చల్ నియోజకవర్గంలోని 7 పిఎసిఎస్ లు లబ్ది పొందారని తెలిపారు. మోడీ రైతుల కొరకు యురియాకు వేప పూత పోయడం వల్ల యూరియా కొరతను రూపు మాపారని గుర్తు చేశారు.మన ఊరు మన బడి పథకంలో, రైతు వేదికల నిర్మాణంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు,నాబార్డ్ నుండి సహాయం అందివ్వడం జరిగిందని, మేడ్చల్ నియోజకవర్గంలో నిర్మించి మల్లారెడ్డి అసమర్థత వల్ల స్థానిక ప్రజలకు మంజూరు చేయకుండా ఉన్న రెండు పడకల ఇల్ల నిర్మాణంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కరుణాకర్ బాలేష్ తదితరులు ఉన్నారు.

## తాండూరు పోలీస్‌ల తనిఖీల్లో పట్టుబడ్డ లక్ష 50 వేలు

### • టౌన్ సిఐ సంతోష్ కుమార్ వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15)॰ తాండూరు టౌన్ పోలీస్ లు తరచుగా నిర్వహిస్తున్న తనిఖీల్లో పెద్ద ఎత్తున డబ్బులు లభ్యం అవుతున్నాయి ఇందులో భాగంగానే సోమవారం నాడు టౌన్ లో చేపట్టిన వాహనాల తనిఖీల్లో అరవింద్ కుమార్ దగ్గర ఒక్క లక్ష యాభై వేల రూపాయలు లభ్యం అయ్యాయి ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఈ నగదు ఉండడంతో ఆ డబ్బులను స్వాధీనం చేసుకున్న మని తాండూరు టౌన్ సిఐ సంతోష్ కుమార్ పేర్కొన్నారు స్వాధీనం చేసుకున్న డబ్బులను సీజ్ చేసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ట్రెజరరికి పంపినట్లు తెలిపారు ఎలాంటి ఆధారాలు లేకుండా యాభై వేల రూపాయల కు పైగా డబ్బులు ఉంటే స్వాధీనం చేసుకుంటామని సిఐ చెప్పారు వాహనాల తనిఖీల ల్లో తరచుగా డబ్బులు లభ్యం అవుతున్నాయి అని ఆయన అన్నారు ఎన్నికల నిబంధనల మేరకు ప్రతి ఒక్కరూ నడుచుకోవాలి అని అన్నారు లేనిచో చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు తాండూరు టౌన్ లో ప్రతి రోజు వాహనాల తనిఖీలుచేస్తున్నట్లు సిఐ సంతోష్ కుమార్ పేర్కొన్నారు.

## కాచవాని సింగారం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా నాగులపల్లి నవీన్ ఏకగ్రీవంగా ఎన్నిక



నూతన కార్యవర్గం సభ్యులను సన్మానిస్తున్న నాయకులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 15) : ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారం గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా నాగులపల్లి నవీన్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంబేద్కర్ సంఘం కార్యలయంలో నూతన కార్యవర్గం ఎన్నిక కాగా ప్రధాన కార్యదర్శిగా పెరుమాళ్ళ నరేష్, ఉపాధ్యక్షులుగా ఏర్పుల గిరిబాబు, కిన్నెర కమలాకర్, కోశాధికారి పెరుమాళ్ళ మధు, ప్రచార కార్యదర్శిగా కిన్నెర సత్యంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నాయకులు తెలిపారు. ఈ మేరకు మాజీ వార్డు సభ్యులు పెరుమాళ్ళ సుదర్శన్, కిన్నెర లక్ష్మీశ్రీ జంగయ్య, రాజగోని మహేష్ కుమార్, నాగులపల్లి శ్రీనివాస్, పెరమాళ్ళ జంగయ్యలు నూతన కార్యవర్గాన్ని సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ మేరకు నూతన అధ్యక్షుడు నాగులపల్లి నవీన్ మాట్లాడుతూ తన పై నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్న సభ్యులకు, సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ల జంపుపై మున్సిపల్ ప్రజల ఆగ్రహం

- ఇవేం రాజకీయాలంటున్న ఓట్లేసి గెలిపించిన ప్రజలు
- అధికార పార్టీలోకి వెళ్లడంపై ప్రజల మండిపాటు
- అభివృద్ధి కోసమే పార్టీ మార్పు అనే మాట నిజమేనా లేక వాళ్లు చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికేనా...!



మేడ్చల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15) : ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి జంపుకావడం రాజకీయ నాయకులకే చెల్లుతుంది. రాజకీయాల్లో విలువలంటూ లేకుండా పోయాయని, ఒక పార్టీ గుర్తుపై గెలిచి మరో పార్టీలోకి జంపు అయిన కౌన్సిలర్లపై ఓట్లేసి గెలిపించిన ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు సేవలు చేస్తారనే ఉద్దేశంతో రాజకీయ నాయకులుగా ఎన్నికల్లో గెలిపిస్తే ప్రజలకు సేవ చేయాల్సింది పోయి వారు తమ సొంత రాజకీయ ప్రయోజనాల కోసం పాల్పడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**మొన్నటివరకు బీఆర్ఎస్ :** తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ సాధించారని, కేసీఆర్ దేవుడని గతంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలుపొంది అధికార పార్టీలో చేరిన కౌన్సిలర్లు బ్రహ్మరథం పట్టారు. పదేళ్లపాటు ఆ పార్టీ అధికారంలో ఉండగా ఆ పార్టీ నాయకులు అధికారాన్ని అనుభవించి తమ పనులను చక్కబెట్టుకున్నారు. ఊహించని విధంగా బీఆర్ఎస్ పార్టీ అధికారాన్ని కోల్పోవడంతో ఆ పార్టీ కౌన్సిలర్ల అసలు రంగు బయటపడింది. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ మాటను జవదాటని నాయకులు ఇప్పుడు ఆ కేసీఆర్ మాటలను లెక్క చేయకుండా తమ రాజకీయ భవిష్యత్తు ఎక్కడ ఏ పార్టీలో బాగుంటుంది అంటూ లెక్కలు వేసుకుంటూ మరి వేరే పార్టీలకు జంపవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.



**అభివృద్ధి కోసమే పార్టీల మార్పు :**

ప్రజల సమస్యల పరిష్కారం కోసం, అభివృద్ధి కోసమే తాము అధికార పార్టీలోకి వెళ్తున్నామని కౌన్సిలర్లు తెలిపినప్పటికి ప్రభుత్వంలో ఉంటేనే అభివృద్ధికి సాధ్యమని, దీనిని దృష్టిలో పెట్టుకొని అధికార పార్టీలోకి జాయిన్ అవుతున్నామని, మేము ఏం చేసినా ప్రజల సంక్షేమం కోసమే తప్ప సొంత రాజకీయ ప్రయోజనాల కోసం కాదని తెలుపుతున్నప్పటికీ వాళ్లు చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికే అని ఓట్లేసి గెలిపించిన ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

### • ఆర్డీవో శ్రీనివాస్ రావు వెల్లడి



శిక్షణ ప్రోగ్రామ్‌లో పాల్గొన్నా ఆర్డీవో శ్రీనివాస్ రావు

తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15)॰ పార్లమెంట్ ఎన్నికల ను సెక్టో రల్ అదికారులు పకడ్బందీగా నిర్వహించాలి అని తాండూరు సహాయ రిటర్నింగ్ అధికారి ఎం. శ్రీనివాస్ రావు పేర్కొన్నారు తాండూరు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నాడు తాండూరు సెగ్మెంట్‌కు కేటాయించిన అధికారులకు శిక్షణ ప్రోగ్రామ్‌ను నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్ రావు మాట్లాడుతూ వచ్చే నెల మే 13న నిర్వహించ బోహే పార్లమెంట్ ఎన్నికల కు 26మంది సిక్టో రాల్ అదికారులు అందరూ తమ తమ పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సిబ్బందికి అవసరమగు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ ఎన్నికలను నిస్పక్ష పతంగా నిర్వహించాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ పరిపాలన అధికారి లావణ్య, ఎన్నికల ఉపతహాశీల్దార్ లలిత రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు





శంషాబాద్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 15) : శంషాబాద్ మండల పరిధిలోని బహదూర్‌గూడ గ్రామం నుండి మాజీ సర్పంచ్ సుజాతవెంకటేశ్ గౌడ్, పెద్దగోల్కోండ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లక్ష్మీ మోతియా నాయక్, మాజీ ఎంపీటీసీ జంగయ్య, వార్డు సభ్యులు నందం గౌడ్, తూర్పు రాంరెడ్డి, సురేందర్‌రెడ్డి తదితరులు బీఆర్ఎస్ నాయకలు కార్యకర్తలు 100మంది రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కస్తూరి నరేందర్ ముదిరాజ్, శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ఆద్వర్యంలో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్ధి రంజీత్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు రంజీత్‌రెడ్డి కాంగ్రెస్ పాలన నచ్చి పార్టీలో చేరుతున్నారని రంజీత్‌రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిలకమర్రి మహేందర్, తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీల పట్ల మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించిన రంగారెడ్డి జిల్లా బీసీ అధ్యక్షులు వాల్దాస్ చంద్రశేఖర్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 15) : బీసీల పట్ల చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ నేత మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని రంగారెడ్డి జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు వాల్దాస్ చంద్రశేఖర్‌గౌడ్ అన్నారు. మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కు తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేవెళ్ల పార్లమెంట్‌లో బీసీ అభ్యర్థిని గెలిపించుకునే దమ్ము తమకుందని, ఒక్క బీసీ ఓటు లేకుండా గెలిచే సత్తా మీకుందా అంటూ ప్రశ్నించారు. వెకిలి మాటలతో ఇతర కులాలను, మతాలను కించపరచడం ఆపాలని హితువు పలికారు. చివరగా ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, బీసీ కమిషన్ తక్షణమే స్పందించి మోహన్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీసీలు అందరూ వచ్చి గాంధీభవన్ ముందు ధర్నా చేయడానికి వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని హెచ్చరించారు.

## క్రీడల్లో యువత రాణించాలి

### నార్సింగి మున్సిపాలిటీ చైర్మెన్ రేఖాయాదగిరి



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 15) : క్రీడల్లో యువత నిరంతరం పాల్గొని తమ సత్తా చాటాలని నార్సింగి మున్సిపాలిటీ చైర్మెన్ రేఖాయాదగిరి అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిపిన 5 వ క్రికెట్ టోర్నమెంట్‌లో నార్సింగి మున్సిపాలిటీ చైర్మెన్ రేఖాయాదగిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ.. యువత చిన్నప్పటి నుంచే చదువుతో పాటు క్రీడలపైనా దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగేష్ యాదవ్, విష్ణువర్ధన్, ప్రదీప్‌కుమార్, బక్కని సాయి, మహేందర్, ప్రభాకర్, ఎం.రవీందర్, ఎం.ప్రేమ్, యూత్ ప్రెసిడెంట్ విక్రం తదితరులు పాల్గొన్నారు.

## సాయిరాం ఎన్‌క్లేవ్ సెప్టిక్ ట్యాంక్ స్థలాన్ని కాపాడాలి : కాలనీవాసులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 15) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 5 వ వార్డు సాయిరాం ఎన్‌క్లేవ్ కాలనీలోని సెప్టిక్ ట్యాంక్ స్థలాన్ని కాపాడాలని కాలనీవాసులు కోరారు. ఈ మేరకు సోమవారం వారు సెప్టిక్ ట్యాంక్ స్థలం కబ్జాపై ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. కాలనీ అభివృద్ధి చెందకముందు కాలనీవాసులు సెప్టిక్ ట్యాంకును ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. కాగా ప్రస్తుతం డ్రైనేజీ అందుబాటులోకి రావడంతో ఆ సెప్టిక్ ట్యాంకును వినియోగించుకోకపోవడంతో ఆ స్థలం ఖాళీగా ఉండేదని వెల్లడించారు. దీన్ని అదునుగా చూసుకొని కొంత మంది ఆ స్థలాన్ని కొనుగోలు చేశామని పత్రాలను సృష్టించి నిర్మాణాలు చేపడుతున్నారని తెలిపారు. ఈ విషయాన్ని బీజేఎంసీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి ఆ స్థలంలో నిర్మాణం చేపట్టకుండా చూడాలని విజ్ఞప్తి చేసినా వారు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కాలనీలోని స్థలాన్ని ఇదే కబ్జా చేస్తుంటే అడ్డుకునే వారు లేరా అని నిలదీశారు. సెప్టిక్ ట్యాంక్ స్థలాన్ని ఎట్టి పరిస్థితుల్లో తమ కాలనీవాసులు ఆ స్థలాన్ని వదులుకోమని, కాపాడుకునే వరకు నిరసన తెలుపుతామన్నారు.

## శెట్టిపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు పశువుల కొట్టం దగ్ధం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15 ) ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామంలో సోమవారం ప్రమాదవశాత్తు మాదుగుల రామచంద్రకి చెందిన గుడిసె (ఎడ్ల కోట్టం) అగ్నికి దగ్ధమైంది.. ఈ ప్రమాదంలో గుడిసెలో ఉన్న వ్యవసాయ పనిముట్లు, కల్లు డ్రమ్ములు, తదితర వస్తువులు దగ్ధమైనట్లు బాధితుడు తెలిపారు. బాధితున్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## వినూత్న ఎస్‌కెయులను ప్రారంభించిన ట్రావెల్ అండ్ లైఫ్ స్టైల్ బ్రాండ్ స్విస్ మిలిటరీ

హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రీమియం, వినూత్న ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన జీవనశైలి బ్రాండ్, స్విస్ మిలిటరీ, దక్షిణ భారతదేశంలో తమ కార్యకలాపాలను విస్తరించడంతో పాటు, ట్రావెల్ గేర్ విభాగంలో కొత్త ఎస్ కె యు లను ప్రారంభించినట్లు వెల్లడించింది.స్విస్ మిలిటరీ తమ నూతన ట్రావెల్ గేర్ ఉత్పత్తులను పరిచయం చేయాలనే నిర్ణయం భారతదేశంలోని శక్తివంతమైన మార్కెట్ ద్వారా నడపబడుతుంది. స్విస్ మిలిటరీ యొక్క ఈ వ్యూహాత్మక చర్య భారతీయ వినియోగదారుల యొక్క పెరుగుతున్న ఆకాంక్షలు మరియు ప్రీమియం లగేజ్ , ట్రావెల్ గేర్‌ల కోసం పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా ఉంటుంది. కొత్త ఉత్పత్తి శ్రేణిలో 8-వీల్ డిజైన్‌లు , అల్యూమినియం ట్రాలీల వంటి ప్రత్యేక స్పెసిఫికేషన్‌లతో వివిధ రంగులలో తొమ్మిది ట్రావెల్ ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. ఇవి కార్యాచరణ మరియు సరసమైన ధర పరంగా పరిశ్రమలో నూతన ప్రమాణాలను ఏర్పరుస్తాయి.స్విస్ మిలిటరీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అనూజ్ సాహ్నీ మాట్లాడుతూ తమ ఆవిష్కరణలు , విస్తరణ ప్రయాణాన్ని స్విస్ మిలిటరీ కొనసాగిస్తున్నందున, మా సరికొత్త శ్రేణి ట్రావెల్ గేర్ ఉత్పత్తులను ప్రారంభించడం నాకు చాలా ఆనందంగా ఉంది. మా లక్ష్యం కేవలం మా కస్టమర్ల అంచనాలను అందుకోవటం మాత్రమే కాదు, వాటిని అధిగమించడం , ఈ తాజా కలెక్షన్ అసమానమైన నాణ్యత మరియు కార్యాచరణను అందించడంలో మా అంకితభావాన్ని సూచిస్తుందని అన్నారు. దక్షిణ భారతదేశంలో స్విస్ మిలిటరీ విస్తరణలో అచలా కమర్షియల్ వెంచర్స్ వంటి రిటైలర్‌లతో కీలకమైన భాగస్వామ్యాలు తోడ్పాటు వుంది దక్షిణ భారతదేశంలో మా కార్యకలాపాలను విస్తరించడం అనేది ఈ ప్రాంతంలో మా కస్టమర్‌లకు సేవలందించాలనే మా నిబద్ధతలో ఒక కీలకమైన ముందడుగు. హైదరాబాద్, చెన్నై మరియు త్రివేండ్రంలో మా ప్రస్తుత కార్యకలాపాలతో , దక్షిణ భారతదేశంలోని ఐదు రాష్ట్రాలలో మా పరిధిని విస్తరించడానికి మేము సిద్ధంగా ఉన్నాము అని స్విస్ మిలటరీ, మేనేజింగ్ డైరెక్టర్,అనుజ్ సాహ్ని అన్నారు.

## శారదానగర్‌లో కళాభారతి వారిచే ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమం

### భక్త పోతన ఏకపాత్రాభినయం - సంగీత విభావరి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వసంత నవరాత్రుల సందర్భంగా శారదానగర్‌లోని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద కళాభారతి సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమం జరిగింది. స్థానిక గాయనీ గాయకులచే భక్తి సంగీత విభావరి, తంగిరాల అరుణ్ కుమార్ చే భక్త పోతన ఏకపాత్రాభినయం రసవత్తరంగా నిర్వహించారు. టి. ఫణిచంద్ర, బ్రహ్మణి, చిన్మయి, తేజస్వి, పర్ణిక, చిరంజీవి అహిరూప్, పలు భక్తి గీతాలు ఆలపించి ఆలరించారు. ఈ కార్యక్రమంలో కళాభారతి కన్వీనర్ కొప్పోలు జగన్నాదరావు, రఘురామయ్య, ప్రసన్నాంజనేయులు, వై. శివరామప్రసాద్, దేవాలయ కమిటి సభ్యులు సి.హెచ్. నరసింహారావు, సత్యారెడ్డి, రామక్రిష్ణ, మాధవరెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం కార్యదర్శి కె.యల్. నరసింహారావు, నరసింహారావు, టి. యాదగిరిరావు, వేణుధరశాస్త్రి, బాబూరావు, లక్ష్మీవీరన్న, లక్ష్మీభాయి, రమ, విఆర్‌కె హనుమంత రావు, శివాజీకుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మధిర సత్యనారాయణను సత్కరించిన అంబేద్కర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు

అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ఃభారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఇమాంపురాలోగల నవ భారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణను కమిటీ ప్రతినిధులు ప్రత్యేకంగా ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా మధిర సత్యనారాయణ ప్రత్యేకంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన డా. ప్రేమ్ ప్రకాష్ శర్మ

అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ఃభారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని చుడిబజార్‌లోగల అంబేద్కర్ విగ్రహానికి స్థానిక సంఘ సేవకుడు డా. ప్రేమ్ ప్రకాష్ శర్మ ప్రత్యేకంగా అంబేద్కర్‌కు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.అదేవిధంగా టి.డి.పి. రాష్ట్ర వాణిజ్య సెల్ నాయకుడు కె.డి. దినేష్‌కూడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులుఅర్పించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రత్యేకంగా వారిని ఘనంగా సత్కరించారు.

## మధు యాష్కి గౌడ్‌కు మాతృ వియోగం

### నివాళ్లు అర్పించిన మంత్రులు, ఇతర ప్రముఖులు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃటి పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్ మాతృమూర్తి యాష్కి అనసూయ (85) సోమవారం ఉదయం పరమ పదించారు. కొన్ని రోజులుగా ఆమె వృద్యాప్య సమస్యలతో కూడిన అస్వస్థతతో బాధపడుతున్నారు. మధ్యాహ్నం మూడు గంటల వరకు బంజరాహిల్స్‌లోని ఇంట్లోనే ఆమె పార్ధీవ దేహాన్ని ఉంచారు. జాతీయ నేతగా ఎదిగేందుకు చిన్నప్పటి నుంచి తనకు నేర్పిన క్రమశిక్షణ, ఉన్నత చదువులు చదివేందుకు అందించిన ప్రోత్సాహాన్ని మధు యాష్కి గౌడ్ గుర్తుచేసుకొని కంట తడి పెట్టుకున్నారు. విషయం తెలుసుకున్న మంత్రులు, ప్రముఖులు మదు యాష్కి నివాసానికి చేరుకొని అనసూయమ్మ పార్ధీవ దేహానికి నివాళ్లు అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. సంతాపం ప్రకటించిన ముఖ్యమంత్రి మధుయాష్కిగౌడ్ మాతృమూర్తి అనసూయమ్మ మరణ వార్త విషయం తెలుసుకున్న ముఖ్యమత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తన సంతాపాన్ని ప్రకటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. హయత్‌నగర్‌లో అంత్యక్రియలు అనసూయమ్మ పార్ధీవ దేహాన్ని సాయంత్రం హయత్‌నగర్‌లోని పాత ఇంటికి తీసుకురాగా అక్కడ బంధువులు, పాత హయత్‌నగర్ గ్రామస్తులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై నివాళ్లు అర్పించారు.

# సోషల్ మీడియా వేదికగా పాలి"ట్రిక్స్"

● ప్రతి పార్టీ అభ్యర్థులకు పర్సనల్‌గా గ్రూపులు ● పోస్టులతో ప్రచారం నిర్వహిస్తున్న అభిమానులు, మద్దతు దారులు ● స్పీడందుకున్న ఎన్నికల ప్రచారం రూల్స్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు అసత్య ప్రచారం చేస్తే కఠిన చర్యలు : అద్దాని సత్యనారాయణ, మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్

మేడ్చల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15) :పార్లమెంట్ ఎన్నికల్లో సోషల్ మీడియా కీలక పాత్రను పోషించనుంది. తక్కువ సమయంలో ఎక్కువ ప్రచారానికి అవకాశం ఉండడంతో అన్ని రాజకీయ పార్టీలు పూర్తిగా సోషల్ మీడియాపై ఆధారపడుతున్నాయి. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజవర్గం పరిధిలో ఇప్పటికే దాదాపు అన్ని పార్టీల అభ్యర్థులు సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకొని ప్రచారం సాగిస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నేతలు ఎవరికి వారు సొంతంగా సామాజిక మాధ్యమాల్లో తమదైన ఖాతాలు తెరిచి ప్రచారం నిర్వహించుకుంటున్నాయి. ఎన్నికల షెడ్యూల్ జారీకి ముందు నుంచే సామాజిక మాధ్యమాల్లో తమకంటూ ప్రత్యేకంగా ఖాతాలను తెరిచి తమ రోజు వారి కార్యక్రమాలు, సభలు, సమావేశాలు, సంక్షేమ పథకాల వంటివి ఎప్పటిప్పుడు షేర్ చేస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ జారీ అయిన తర్వాత కోడ్ అమలులోకి రావడంతో ప్రచారంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో విస్తృత స్థాయిలో పరోక్ష ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఇవి అభ్యర్థులు, నేతల పేరుతో కాకుండా వారి మద్దతుదారులు, అభిమానుల పేర్లతో చెలామణీ అవుతున్నాయి.

**మూడంచెల్లో...:** సామాజిక మాధ్యమ ప్రచారం మూడంచెల్లో జరుగుతోంది. అందులో మొదటిది రాజకీయ పార్టీ లేదా నాయకులకు చెందిన సామాజిక మాధ్యమాలు. రెండో దశలో అభిమానులు ఉంటున్నారు. మూడో దశలో సానుభూతిపరులు ఈ ప్రచారాన్ని చేస్తున్నారు. ప్రస్తుతం ప్రతి రాజకీయ పార్టీకి ఒక సోషల్ మీడియా సెల్ ఉంది. ఈ మాధ్యమం ద్వారా రాజకీయ పార్టీ మేనిఫెస్టోలోని అంశాలు, నేతలు చేపట్టిన కార్యక్రమాలు, వారి వాగ్దానాలు, సంక్షేమ కార్యక్రమాలు. ఇలా అనేక అంశాలపై పోస్టర్లు, అందరికీ అర్థమయ్యేలా ఆసక్తికరమైన ఫొటోలను సిద్ధం చేసి వాటిని వారి అధికారిక సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తున్నారు. సామాజిక మాధ్యమం ప్రచార వ్యూహంలో మూడు అంచెలో ఉండే సానుభూతి పరులు తమ సామాజిక మాధ్యమ ఖాతాల్లో తాము ఇష్టపడే పార్టీ నేతలకు సంబంధించిన సమాచారాన్ని పంపుతున్నారు. వీరిలో కొందరు నేరుగా ఇందులో భాగస్వాములు అవుతుండగా, మరికొందరు సామాజిక మాధ్యమంలో జరుగుతున్న ప్రచారం వల్ల ప్రభావితమై ఇందులో పాలుపంచుకుంటున్నారు.

**గ్రూపుల గోల...:**
యువకులు అత్యధికంగా వాట్సాప్, ఫేస్ బుక్, ట్విటర్ ఖాతాలు ఉపయోగిస్తున్నారు. ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీల నాయకులు ప్రచారం చేసుకోవడానికి తమ పార్టీ కార్యకర్తలతో కొత్త వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేయించి ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు సామాజిక మాధ్యమాల్లో వివిధ రకాల రాజకీయ ఆరోపణలు, విమర్శలు చేసుకుంటున్నారు. కొన్ని సందర్భాల్లో విమర్శలు హద్దులు దాటి గొడవలకు దారి తీసే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చింది. రాజకీయ పార్టీలు, నాయకులు, కార్యకర్తలు సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేస్తున్న ప్రచార కార్యక్రమాలు, రాజకీయ విమర్శలు పరిశీలన చేయడానికి మండల స్థాయిలో ప్రత్యేక మీడియా మానిటరింగ్ బృందాన్ని ఏర్పాటు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా సామాజిక మాధ్యమాల్లో ప్రచారం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల అధికారులు హెచ్చరిస్తున్నారు.

**నిరంతర నిఘా...:** పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావడంతో మండలంలో రాజకీయ పార్టీల నాయకులు సామాజిక మాధ్యమాల్లో చేస్తున్న ప్రచార కార్యక్రమాలను పరిశీలించడానికి మీడియా మానిటరింగ్ బృందాన్ని ఏర్పాటు చేశారు. ఎన్నికల సంఘం నిబంధనలకు విరుద్ధంగా రెచ్చగొట్టేలా ప్రసంగాలు, విమర్శలు చేసిన సంబంధిత వాట్సాప్ గ్రూప్ అడ్మిన్, పోస్టులు చేసిన వ్యక్తికి నోటీసులు జారీ చేయడంతో పాటు విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నారు.

**అసత్య ప్రచారం చేస్తే కఠిన చర్యలు: అద్దాని సత్యనారాయణ, మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్**

సోషల్ మీడియా, సామాజిక మాధ్యమాల్లో విద్వేష పూరితంగా, అసభ్య పదజాలంతో దూషిస్తూ పెట్టిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. సోషల్ మీడియాలో అసత్యాలను ప్రచారం చేసే వారిపై కేసుల్ని నమోదు చేయటంతో పాటు.. వేగవంతంగా శిక్షలు పడేలా చూస్తాం. ప్రస్తుతం ఉన్న సాంకేతికత ఆధారంగా పోస్టు పెట్టే వారిని తేలికగా పట్టుకుంటాం. శాంతి, భద్రతలకు విఘాతం కలిగించే విధంగా సోషల్ మీడియా వాట్సాప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్లలో పోస్టులు పెట్టేవారిపై ప్రత్యేకమైన నిఘా ఏర్పాటు చేశాం. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేస్తాం.

–అద్దాని సత్యనారాయణ,
మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్

పార్లమెంట్ ఎన్నికల ప్రచారం కొత్త పుంతలు తొక్కుతోంది. సోషల్ మీడియా వేదికగా ఎన్నికల ప్రచారానికి అన్ని పార్టీల అభ్యర్థులు శ్రీకారం చుట్టారు. ఇంటర్నెట్ అందుబాటులోకి రావడంతో సోషల్ మీడియా అందరికీ చేరువైంది. ప్రతి ఒక్కరు దాదాపుగా ఫోన్లలోనే ఎక్కువ సమయం గడిపేస్తున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సోషల్ మీడియా వాడకం ఎక్కువగా విస్తరించింది. ఇంటర్నెట్ అందరికీ అందుబాటులోకి రావడం, ప్రతీ ఒక్కరు స్మార్ట్ ఫోన్లు వాడటంతో ఎన్నికల ప్రచారంలో అన్ని పార్టీలు సోషల్ మీడియాపై ఆధారపడుతున్నాయి. పార్టీలు, నేతలకు సోషల్ మీడియా గురించి ప్రత్యేక ప్రచార వ్యూహాలు పన్నాల్సిన అవసరం ఏర్పడింది. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ సోషల్ మీడియా ఎన్నికల వేళ యుద్ధ భూమిలా మారుతుంది. అయితే హద్దు దాటితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు.



# ఆ భూముల్లో క్రయ - విక్రయాలు జరుగకుండా చూడండి

● నిర్మాణాలు చేయకుండా అదేశించండిః సింగిరెడ్డి నరేందర్ రెడ్డి ● కలెక్టరేట్‌లో వినతి పత్రం అందజేత



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల 15)ః మేడ్చల్ మండలం గౌడవల్లి గ్రామంలో ప్రభుత్వానికి చెందాల్సిన భూమి సర్వే నెంబర్: 331/1-2, 352, 364, 365/1-2, లలోని 29.24 ఎకరాల భూమిలో క్రయ, విక్రయాలు జరుగకుండా, అలాగే, రిజిస్ట్రేషన్ చేయకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే సదరు భూముల్లో ఎలాంటి నిర్మాణాలు జరుగకుండా పంచాయతీ కార్యదర్శికి ఆదేశాలు ఇవ్వాలని ఆ గ్రామ నివాసి, బి.జె.పి జిల్లా నాయకులు సింగిరెడ్డి గోపన్నగారి నరేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్ ను కోరారు. సోమవారం ఆయన ఈ మేరకు కలెక్టరేట్‌లోని ఇన్వర్డ్ సెక్షన్ లో వినతి పత్రం దాఖలు చేశారు. అనంతరం ఆయన మీడియాకు వివరాలు వెల్లడిస్తూ, ఇందుకు సంభందించి జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వానికి చెందాల్సిన భూమిని అక్రమ ఆక్రమణధారుల నుంచి కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

# రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

● రక్తదాన శిబిరంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలి
● చేన్గోములు ఎస్ఐ మధుసూదన్ రెడ్డి




పూడూరు మేజర్ న్యూస్ (ఎప్రిల్ 15)ః రక్తదా నం చేసి ప్రాణదాతలు కావాలని చేన్గోముల్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. పరిగి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ఆదేశానుసారం నేడు పరిగి ఏ బి ఎస్ ఫంక్షన్ హాల్ లో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. రక్తదానం/ అవయవ దానాలు చేసి ఇత రుల ప్రాణాలను కాపాడి పరోక్షంగా జీవించా లని సూచించారు దానాలన్నింటిలో కెల్లా రక్తదానం ఎంతో గొప్పదని ఉపోద్ఘటిం చారు. యువత సన్మార్గంలో నడవాలన్నారు రహదారు లపై జరిగే రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు గురైన వారు ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని వారికి రక్తదానం/ అవయవ దానాలు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలవాలని అన్నారు. యువత రక్తదాన శిబిరానికి పెద్ద ఎత్తున తరలివచ్చి రక్తదానం చేయాలని కోరారు.

గ్రామీణ ప్రాంత యువకులు

# క్రీడల్లో రాణించాలి

★కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్



బహుమతులు ప్రధానం చేస్తున్న భరత్ కుమార్.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15)ః గ్రామీణ ప్రాంత యువకులు క్రీడల్లో రాణించాలని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్ అన్నారు. కుల్కచర్ల మండలం పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ చివరి రోజు పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడాకారులు గెలుపు ఓటములను సహజంగా తీసుకొని క్రీడల్లో రాణించి మంచి నైపుణ్యాన్ని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు కృష్ణ, రాములు, ప్రభాకర్, రాజు, గోవర్ధన్ రెడ్డి, రాజు, రమేష్, నర్సిములు, నరేష్, కృష్ణ, తదితరులు ఉన్నారు.

# అన్నోజిగూడ యాదాద్రి పార్కులో పక్షులకు నీళ్లు పెడుతున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15) : పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ యాదాద్రి పార్కులో మున్సిపాలిటీ చైర్మన్ బోయవల్లి కొండల్ రెడ్డి సోమవారం పక్షులకు చిన్న చిన్న మట్టిపాత్రలలో నీటిని పెట్టి అందులో చిరుదాన్యాలు వేసి పక్షులకు అందుబాటులో పెట్టారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వేసవి ఎండలు మండిపోతుండడంతో పక్షులకు నీటిని అందుబాటులో ఉంచే విధంగా చూడాలని కోరారు.

# ఆలయ భూముల వేలం

★ దేవాదాయ శాఖ అధికారి శేఖర్ గౌడ్ వెల్లడి



తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 15)ః వికారాబాద్ జిల్లా తాండూరు మండలం చంద్రవంచ గ్రామంలో ఆలయ భూముల వేలం ముగిసింది. వీరాంజనేయ స్వామి దేవస్థానాలకు సంబంధించిన 32ఎకరాలు భూములను ఒక్క సంవత్సరం పాటు సాగు చేసుకునేందుకు వేలం దేవాదాయ శాఖ అధికారి శేఖర్ గౌడ్, సూపర్వైజర్ బలరాం ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ పెద్దలు యువకుల నడుమ జరిగిన ఈ కార్యక్రమంలో 50 మంది మంది పాల్గొనగా 4గురు ఆలయ భూములను వేలం పాడుకున్నారు. ఈ పాట ద్వారా చంద్రవంచ వీర ఆంజనేయ దేవాదాయ శాఖకు 3 లక్షల 15 వేల రూపాయల ఆదాయం సమకూరిందని ఎండోమెంట్ అధికారి శేఖర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సుదర్శన్ రెడ్డి, సర్పంచ్ శ్రీదేవి భర్త విజయ్ కుమార్, సర్వాణి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.